


# విశాఖ సమాచారమ్




Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, Rajahmundry, Kakinada, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

RNI No.52722/90 సంపుటి : 38 సంచిక : 144 విశాఖపట్నం, 13 మార్చి 2026 శుక్రవారం E-mail : vspnews@gmail.com పేజీలు : 8 వెల : రూ.2.00

సత్యమేవ జయతే

రైతన్నకు ఇచ్చిన
హామీని నిలబెట్టుకున్నాం

'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్'

అన్నదాతకు ఏటా
రూ.20,000
ఆర్థిక సాయం

2025-26 సంవత్సరానికి
రైతుల ఖాతాల్లో
రూ.8,985.41 కోట్లు జమ

రాష్ట్రంలోని
46,85,838
మంది రైతులకు లబ్ధి

రాష్ట్ర వాటా రూ.6,560.18 కోట్లు, కేంద్ర వాటా రూ.2,425.23 కోట్లు

గౌ|| భారత ప్రధాని
శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...

గౌ|| ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా
నేడు మూడవ విడత కింద రూ.6,000 జమ

తేదీ & సమయం : 13 మార్చి 2026, సాయంత్రం 4 గంటలకు

బాబు సూపర్ 6

అన్నదాత సుఖీభవ



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అన్నదాత సుఖీభవ పథకం - రైతన్నకు వరం

# సార్... మా కూతురు ఎక్కడ?

- 22 రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న తల్లిదండ్రులు
- ఫిబ్రవరి 19న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- అనుమానితుల పేర్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన



**విజయనగరం జిల్లా, విశాఖ సమాచారమ్, మార్చి 12 :** అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు ఏమైందో తెలియదు.. ఎక్కడకు వెళ్లిందో అర్థంకావడం లేదు.. ఏ పరిస్థితుల్లో ఉందో ఆందోళనగా ఉంది.. అమ్మేశారేమోనని అనుమానంగా ఉంది.. మా కూతురును వెతికిపెట్టండి సారూ.. అంటూ 22 రోజులుగా చీపురుపల్లి పోలీస్ స్టేషన్ చుట్టు తిరుతున్నా పట్టించుకునే పాపాన పోవడం లేదు.

మా కూతురు కనిపించడం లేదని పుట్టెడు దుఃఖంలోఉంటే సీఐ, ఎస్ఐలు నిర్లక్ష్యంగా.. చులకనగా తమతో మాట్లాడుతున్నారంటూ అమాయకులైన ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గొల్లలములగాం గ్రామానికి చెందిన పిసిని బాలాజీ తన భార్యతో కలిసి బుధవారం సాయంత్రం మీడియా ముందు తమ గోడు వినిపిస్తూ కన్నీరుపెట్టారు. విజయనగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాలిక ఫిబ్రవరి 19న ఇంటి నుంచి వెళ్లి తిరిగి చేరుకోలేదన్నారు.

అదే రోజు చీపురుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశామని చెప్పారు. తమ గ్రామానికి చెందిన మైలపల్లి అమ్మాజీ తమ బిడ్డను ఏదో చేసి ఉంటాడని పోలీసులకు చెప్పినప్పటికీ ఆ వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు పిలిచి ఎందుకు విచారించడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలిక... తల్లిదండ్రులకు ఓ లేఖ రాసి విడిచి వెళ్లింది. అందులో 'సారీ నాన్న' అంటూ రాసి ఉన్న లేఖ కలకలం సృష్టిస్తోంది.

# 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితి చూడలేదు



**పార్వతీపురం మన్యం జిల్లా:** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు టీడీపీ ఎమ్మెల్యే, గిరజన శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్‌దేవ్‌ల మధ్య విబేధాలు మరోసారి భగ్గుమన్నాయి. మంత్రి సంధ్యారాణి పీఎస్ సతీష్ ఓ మహిళా ఉద్యోగినిపై ఆర్థిక, లైంగిక వేధింపుల కేసు విషయంలో పట్టణ, రూరల్ సీఐలు అప్పలనాయుడు, రామకృష్ణ బుధవారం భంజ్‌దేవ్ ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. బాధితురాలి ఫోన్ నుంచి భంజ్‌దేవ్‌కు పలుమార్లు ఫోన్లు రావడం, భంజ్‌దేవ్ ఫోన్ నుంచి ఆమెకు ఫోన్ వెళ్లడంపై ప్రశ్నించారు.

తనకు అన్యాయం జరిగిందని పలుమార్లు ఆమె ఫోన్లో తెలిపిందని, పార్టీకి చెడ్డపేరు వస్తుందన్న భావనతో మంత్రి సంధ్యారాణితో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించినట్టు భంజ్‌దేవ్ తెలిపారు. వివాదం పెద్దదికావడంతో సీఎంవో కార్యాలయం నుంచి ఫోన్లు వచ్చాయని, టీడీపీ అరకు పార్లమెంట్ ఆఫీస్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు సైతం ఫోన్ చేసి, ఆమెతో (ఫిర్యాదుదారురాలితో) ఫోన్లో మాట్లాడించాలని చెప్పడంతో ఆమెకు ఫోన్ చేసి ఇంటికి పిలిపించానని, నాగేశ్వరరావు వాట్సాప్‌కాల్‌లో తనఫోన్ నుంచి బాధితురాలితో మాట్లాడినట్టు వివరించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఘటన తీరును వివరించానన్నారు.

**విచారణ జరిపించడం బాధాకరం**

పోలీసుల విచారణ తర్వాత భంజ్‌దేవ్ మీడియాతో మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశానని, అధికార పార్టీలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధినైన తనకు చాలా మంది బాధితులు ఫోన్ చేస్తారని పేర్కొన్నారు. 42 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న తనను ఇలాంటి విషయాలపై ఏ రోజు పోలీసులు విచారణ జరపడం తెలియదని, బాధాకరమంటూ వాపోయారు. మంత్రి పీఎస్ కేసులో తన కాల్‌డేటాను అనుమానించి పోలీసులతో విచారణ జరిపించడం బాధకలిగిస్తోందన్నారు. ఎవరి ప్రోద్బలంతో పోలీసులు విచారణకు వచ్చారో అందరికీ అర్థమవుతుందని, జరిగిన విషయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని భంజ్‌దేవ్ స్పష్టం చేశారు.

# ఎల్‌పీజీ కష్టాలకు త్వరలో విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. దేశీయంగా పరిస్థితిని చక్కదిద్దేందుకు శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అయితే అంతర్జాతీయంగా సరఫరాలో తలెత్తే సాంకేతిక అంశాలపై మనకు పూర్తి నియంత్రణ ఉండదని ఆయన స్పష్టం చేశారు. కేరళ సహా పలు రాష్ట్రాల్లో హోటళ్లు మూతపడటం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితులపై ఆయన విచారం వ్యక్తం చేశారు. గ్యాస్ ధరల నియంత్రణకు సంబంధించి ఇప్పటికే పటిష్టమైన యంత్రాంగం అమల్లో ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలైన పెట్రోలియం కంపెనీలే ధరల నిర్ణయాధికారాన్ని కలిగి ఉన్నాయని మంత్రి తెలిపారు. హోర్ముజ్ జలసంధి మన ఇంధన భద్రతకు అత్యంత కీలకమైనప్పటికీ, కేవలం ఇంధనం కోసం యుద్ధానికి వెళ్లడం సరైన నిర్ణయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలనేది భారత విధానమని స్పష్టం చేశారు.

# బ్యారెల్ ధర అంతకు చేరుతుంది

**టెహ్రాన్ :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. హోర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో తీవ్ర సంక్షోభం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ, జీ–7 దేశాలు ప్రత్యేక సమావేశం జరిపి అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సిన చమురు నిల్వలను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ప్రపంచ దేశాలు చమురు ధరలు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని ప్రకటించింది.

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం కారణంగా చమురు మార్కెట్‌లో తలెత్తిన అంతరాయాలను పరిష్కరించేందుకు అంతర్జాతీయ ఇంధన సంస్థ (IEA) కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తమ అత్యవసర నిల్వల నుండి 4 మిలియన్ల బ్యారెళ్ల చమురును మార్కెట్‌కు అందుబాటులోకి తీసుకురావాలని 32 సభ్య దేశాలు నేడు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు సమాచారం.

EA ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ మాట్లాడుతూ "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన చమురు సంక్షోభం ఉందని కనుకటి ×జూూ సభ్య దేశాలు తక్షణమే స్పందించి అధిక మట్నత్తంతో చమురు నిల్వలువిడుదల చేయడానికి ఒప్పుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. అయితే మరోవైపు ఇరాన్ చమరు ధరల పెరుగుదలపై ప్రపంచదేశాలకు వార్నింగ్ ఇచ్చింది.

"బ్యారెల్ చమురు ధర 200 డాలర్లు చెల్లించడానికి ప్రపంచదేశాలు సిద్ధంగా ఉండాలి. 1970 తర్వాత ఏర్పడిన చమురు సంక్షోభాన్ని ఎదుర్కొవడానికి (IEA) పెద్ద మట్నత్తంలో చమురు నిల్వలను విడుదల చేయడానికి సిద్ధంగా ఉండాలి" అని తెలిపింది.




ప్రస్తుతం చమురు బ్యారెల్ ధర 90 –110 డాలర్లుగా ఉంది. అదే విధంగా హర్మూజ్ జలసంధి మీదుగా చమురు రవాణాకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతులిచ్చేది లేదని ఒక వేళ తమని కాదని వెళితే నౌకలను పేల్చివేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే మూడుకు పైగా నౌకలను పేల్చివేసింది.

కాగా ఇంత సంక్షోభ పరిస్థితుల్లోనూ భారత్ వెళ్లే నౌకలకు ఇరాన్ అనుమతిచ్చింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ జరిపిన చర్చలు ఫలించి భారత నౌకలకు హోర్మూజ్ జలసంధిలో రవాణాకు పచ్చ జెండా ఊపింది.. కాగా పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై దాదాపు రెండు వారాలు గడుస్తోంది. ఈ దాడిలో ఇప్పటివరకూ 2వేలకు పైగా ప్రజలు మృతిచెందారు. అయితే అమెరికా, ఇరాన్ ఇరు దేశాలు తగ్గకపోవడంతో యుద్ధం ఇంకా కొనసాగుతోంది.

# రాజేంద్ర ప్రసాద్ గారు.. సారీ చెప్పండి : విశాల్ ట్వీట్

**తమిళనాడు :** తమిళుల ఆరాధ్య దైవం, దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ పై టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు కోలీవుడ్‌లో సంచలనంగా మారాయి. 'కత్తి కాంతారావు జాతీయ అవార్డు' ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన.. కాంతారావు నటనను పొగిడే క్రమంలో ఎంజీఆర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాంతారావుని చూసి ఎంజీఆర్ భయపడ్డారంటూ రాయడానికి వీల్లేని ఓ పదాన్ని వాడారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా ఈ వ్యాఖ్యలపై కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ స్పందించారు. ఎంజీఆర్‌పై రాజేంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు విని దిగ్భ్రాంతికి గురయ్యానని చెబుతూ..వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని కోరుతూ ట్వీట్ చేశారు. తెలుగు సినిమా పరిశ్రమలోని సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను చూసి, విని దిగ్భ్రాంతికి గురయ్యాను. తమిళనాడులో ఒక దిగ్గజ నటుడిగా మాత్రమే కాకుండా గొప్ప నాయకుడిగా కూడా పేరుగాంచిన దివంగత దిగ్గజ నటుడు ఎంజీఆర్ గురించి మీరు చేసిన ప్రసంగాన్ని ఖండిస్తూ ఈ ట్వీట్ రాస్తున్నాను.

దిగ్గజ నటుడు శ్రీ కాంతారావు గారు గురించి మీరు చేసిన ప్రసంగం బాగుంది. కానీ ఆయనను పొగిడేందుకు మరొక దిగ్గజ




నటుడు ఎంజీ రామచంద్రన్ గారిని కించపరచడం తగదు. ఆయన్ను ఆరాధించే ప్రజల మనోభావాలను గాయపరచడం మంచిది కాదు. ఈ సమయంలో ఏది తప్పనిసరి, ముఖ్యమైనదో మీకు బాగా తెలుసు. ఈ వివాదానికి మీరు ముగింపు పలకాలని అభ్యర్థిస్తున్నాను. మీరు క్షమాపణలు చెప్పాలని కోరుతున్నందుకు మన్నించండి. ఎవరైనా మీ స్థాయి నటుల గురించి భవిష్యత్తులో చెడుగా మాట్లాడితే... నటుడిగా నేను కూడా అలాగే చేస్తాను. కాబట్టి మీరు ఈ విషయంపై క్షమాపణ చెబుతున్నారని చెప్పడానికి సారీ చెబుతున్నాను. మిమ్మల్ని ఆ దేవుడు ఆశీర్వదించాలని ఆశిస్తున్నాను'అని విశాల్ ట్వీట్ చేశాడు.

# ప్రతి సోమవారం హోటళ్లకు 'వీక్లీ హాలిడే'




**అమరావతి:** గ్యాస్ కొరత కారణంగా రాష్ట్రంలోని స్టార్ హోటళ్ల నుంచి జొమాటొ, స్విగ్గీ ఆన్‌లైన్ ఆర్డర్లను త్వరలో నిలిపివేస్తున్నట్టు హోటళ్ల అసోసియేషన్ జేఏసీ ప్రకటించింది. ముఖ్యంగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతతో వినియోగాన్ని తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకుంది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో వాణిజ్య గ్యాస్‌కు తీవ్ర కొరత ఏర్పడే అవకాశం ఉండటంతో బుధవారం ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్, ఏపీ హోటల్స్ అసోసియేషన్ జేఏసీ సమావేశమైంది. అనంతరం ఏపీ స్టార్ హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి, విజయవాడ హోటల్స్ అసోసియేషన్

**ప్రతి సోమవారం హోటళ్లకు 'వీక్లీ హాలిడే'**

అధ్యక్షుడు పీవీ రమణ మీడి యాతో మాట్లాడుతూ.. గ్యాస్ కొరతతో పెరుగుతున్న నిర్వహణ ఖర్చులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోతే హోటళ్లను మూసి వేయాల్సిందేనన్నారు. గురువారం నుంచి హోటళ్లలో గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని నిర్ణయించామన్నారు. స్టార్ హోటళ్లలో జొమాటో, స్విగ్గీ ఆర్డర్లను త్వరలోనే నిలిపివేస్తామన్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం రెస్టారెంట్లను పూర్తిగా మూసివేసి 'వీక్లీ హాలిడే'గా ప్రకటిస్తామన్నారు. కర్ణాటక తరహాలో ఏపీలోనూ కొన్ని హోటల్స్ కేవలం టీ, కాఫీ మాత్రమే విక్ర యించే పరిస్థితి వస్తుందన్నారు. రాత్రి 10 గంటల వర కే రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను నడిపేలా చూడా లని ప్రభుత్వాన్ని కోరారు. గ్యాస్ ఏజెన్సీలు వాణిజ్య గ్యాస్ నిల్వలు నిండుకున్నాయని చెప్పడంతో హోటళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. మరోవైపు బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న గ్యాస్‌ను ప్రభుత్వం అరికట్టాలని కోరారు. వాణిజ్య గ్యాస్ నిలిపివేత నిర్ణయంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయని, హాస్పిటాలిటీని ప్రాధాన్యతగా గుర్తించాలని కోరారు.

# నా ధైర్యం మీరే .. నా బలం మీరే : వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి ప్రసంగించారు. మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను.

**మీరే నా ధైర్యం, బలం**

ఆరోజు జగన్ అనే వాడు ఒకే ఒక్కడు. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ.. ఇక్కడ, దేశంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ కలిసి కుట్రలు, కుతంత్రాలు పన్నిన పరిస్థితి చూశాం. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. కారణం జగన్‌కు నమ్మకం ఉన్నది పైన ఉన్న దేవుడు. కింద ఉన్న మీమీద మాత్రమే అని గర్వంగా చెబుతాను. నేను నమ్ముకున్న నా ప్రజలు, నేను నమ్ముకున్న నా దేవుడు.. ఇద్దరూ తోడుగా ఉండి నన్ను నడిపించారు. ఈరోజు నేను చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా విలువలు, విశ్వసనీయతకు ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, నాతో పాటు నడిచే ప్రతి కుటుంబ సభ్యుడు కూడా కాలర్ ఎగరేసుకుని.. అదిగో అతడే మా నాయకుడు, అదిగో అదే మా పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా చెప్పుకునేలా ఈ పార్టీ అడుగులు వేస్తుందని చెప్పి, మరొక్కసారి మీ అందరికి కూడా వినమ్రంగా, వినయపూర్వకంగా, మీ అందరి ప్రేమాభిమానాలకు మరొక్కసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇంకా వైఎస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు.

# పార్లమెంట్: ఎల్‌పీజీ కొరతపై దద్దరిల్లిన ఉభయ సభలు

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యునికి వైద్యం భారమైందని విపక్షాలు ఆరోపించాయి. వస్త్ర, విమానయాన, ఉక్కు, ఆటోమొబైల్ రంగాలు కుదేలవుతున్నాయని ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటు వెలుపల మీడియాతో పేర్కొన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సభ నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. ఇదిలావుండగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలని 118 మంది ఎంపీలు ఇచ్చిన నోటీసుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. నాలుగు దశాబ్దాల తర్వాత స్పీకర్‌పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమన్నారు. రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడుతూ.. "సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఫిర్యాదు చేసేవారు.. సభకు ఎంతసేపు వస్తున్నారో చూసుకోవాలి. జాతీయ సగటు హాజరు 80 శాతం ఉంటే, ఆయన హాజరు 43–51 శాతమే ఉంది' అని ఎద్దేవా చేశారు.

# ఏపీలో పొంచి ఉన్న వంట గ్యాస్ కొరత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. రాష్ట్రంలో 1.61 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు, 10 లక్షల కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. హెచ్ పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ సహా వివిధ కంపెనీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోంది. రాష్ట్రంలో రోజూ 4 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ డిమాండ్ ఉండగా గ్యాస్ కంపెనీల వద్ద ప్రస్తుతం 21505 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎల్పీజీ సహా వివిధ ఉద్యాన ఉత్పత్తుల మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి మంత్రులతో కమిటీ వేసింది ఏపీ ప్రభుత్వం. ఈ మంత్రుల కమిటీలో సభ్యులుగా నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ సభ్యులు ఉన్నారు.

# ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తక వివాదం ఆ ముగ్గురిపై సుప్రీం కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం దృష్టికి ఎన్‌సీఈఆర్‌టీ తీసుకెళ్లింది. "ప్రొఫెసర్ మైకేల్ డానియన్, ఆయన సహచరులు సుపర్ణా దివాకర్, అలోక్ ప్రసన్నకుమార్‌లకు భారత న్యాయ వ్యవస్థను గురించిన సరైన పరిజ్ఞానం లేకపోయి ఉండాలి లేదంటే వాళ్లు ఉద్దేశ పూర్వకంగా భారత న్యాయ వ్యవస్థకు కళంకం ఆపాదించేందుకు వాస్తవాలని వక్రీకరించైనా ఉండాలి" అని ధర్మాసనం పేర్కొంది. భావి తరాల పిల్లల కోసం పాఠ్య పుస్తకాలు తయారు చేసే ప్రక్రియతో ఈ ముగ్గురి ప్రమేయం ఉండటంలో అర్థం లేదని భావిస్తున్నామని స్పష్టం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, విశ్వ విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు ఈ ముగ్గురినీ దూరం చేయాలని, ప్రజాధనంతో చేపట్టే ఏ పనినీ వారికి అప్పగించరాదని కోర్టు స్పష్టంచేసింది.

**సోషల్ మీడియాలో వ్యాఖ్యలపై ఆగ్రహం**

వివాదాస్పద ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాన్ని పూర్తిగా నిషేధిస్తూ సుప్రీంకోర్టు గతనెల 26న వెలువరించిన ఆదేశాలపై సోషల్ మీడియాలో కొందరు ఆకతాయిలు చేసిన వ్యాఖ్యలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు తీర్పుపై ఆక్షేపణీయమైన వ్యాఖ్యలు ప్రచురించిన వెబ్‌సైట్‌లను గుర్తించి సమాచారం అందిస్తే వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం వెల్లడించింది.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వాములుగా ఉన్న చైనా, యూరోపియన్ యూనియన్, మెక్సికో, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ దేశాలను ఈ విచారణలో ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు. వీటితో పాటు స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేషియా, సింగపూర్, థాయ్‌లాండ్, మలేషియా, కంబోడియా, వియత్నాం, బంగ్లాదేశ్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. 'చాలా దేశాలు తమ దేశీయ అవసరాలకు మించి వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ మిగులు ఉత్పత్తిని అమెరికాపైకి నెట్టడం వల్ల మా దేశీయ తయారీ రంగం దెబ్బతింటోంది. అమెరికా పారిశ్రామిక పునాదిని ఇకపై బలి చేయబోము' అని జామీసన్ గ్రీర్ పేర్కొన్నారు.

ఇటీవలే భారత్–అమెరికా మధ్య ఒక చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందన్న హామీతో, అమెరికా తన సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. గతంలో ట్రంప్ చేపట్టిన 'లిబరేషన్ డే' విన్యాసాల తర్వాత భారత్‌పై 25 శాతం సుంకాలు ఉండగా, రష్యా చమురు కొనుగోలు నెపంతో మరో 25 శాతం పెనాల్టీ విధించారు. తాజా విచారణతో ఈ ఒప్పందంపై ఎలాంటి ప్రభావం పడుతున్నదనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

మందుపాతరలు అమరిస్తే.. నౌకల రాకపోకలు సులభంగా నిలిచిపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

**మూడు రకాల సముద్రపు మందుపాతరలు**

అమెరికన్ కాంగ్రెస్ నివేదిక ప్రకారం... ఇరాన్ వద్ద ప్రముఖంగా మూడు రకాల సముద్రపు మందుపాతరలు ఉన్నాయి. ఇందులో లింపెట్ మైన్లు ముఖ్యమైనవి. వీటిని నౌకల గోడలకు అతికిస్తారు. టైమర్ సెట్ చేస్తే ఇవి తీవ్రమైన విధ్వంసాన్ని సృష్టిస్తాయి. ఇక సముద్రంలో తేలియాడుతూ... నౌకలు తాకగానే పేలిపోయే మూర్డ్ మైన్లు మరింతప్రమాదకరమైనవి. ఇవిఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయి అంతకంటే చాలా చవకైనవి.

ఇక నీటి అడుగు భాగంలో ఉండి... నౌక వీటిపైనుంచి వెళ్లగానే సెన్సార్‌ల సహాయంతో పేలిపోయేవి బాటమ్ మైన్లు. ఇవి శబ్దం, ఒత్తిడితో పాటు అయస్కాంతం తరంగాలను పసిగట్టి వెంటనే పేలిపోతుంది. వీటిని ఎలాంటి రాడార్‌లు పసిగట్టలేవు. వీటితో పాటు అత్యంత ప్రమాదకరమైన కొన్ని మైన్లు నౌక కింద నుంచి రాకెట్ వార్‌హెడ్‌ను పైకి కాల్చి నౌక బాడీని దెబ్బతీయగలవు అని రక్షణ నిపుణులు చెబుతున్నారు. అందుకే ఈ మూడు రకాల మైన్లతో హోర్ముజ్ జలసంధిని తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఇరాన్ యోచిస్తోంది.


**హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ సీ మైన్లు**

ఈ మైన్లు చౌకగా తయారవుతాయి, గుర్తించడం చాలా కష్టం, తొలగించడం చాలా నెమ్మదిగా జరిగే ప్రక్రియ. కీలక మార్గాల్లో కేవలం కొన్ని వందల మైన్లు వేస్తేనే ప్రపంచ సముద్ర మార్గాల ద్వారా వెళ్లే చమురు రవాణాలో 20 నుంచి 30 శాతం వరకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అమెరికా గూఢచారి వర్గాల సమాచారం ప్రకారం, హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ కొంతమేర మైన్లు ఏర్పాటు చేయడం ప్రారంభించినట్లు సంకేతాలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఆ చర్యలు పరిమిత స్థాయిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే మొత్తం ముడి చమురు రవాణాలో సుమారు 20 శాతం ఈ మార్గం ద్వారా జరుగుతుంది. అందువల్ల హోర్ముజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన మార్గంగా భావిస్తున్నారు. ఇక ఈ పరిస్థితిపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ మైన్లు వేసి ఉంటే వాటిని వెంటనే తొలగించాల్సిందే అని హెచ్చరించారు.

# యుద్ధం వేళ.. ఇరాన్‌తో చర్చించిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

సౌదీ ఆయిల్ ట్యాంకర్ నౌక ముంబై చేరుకుంది. లైబీరియాకు చెందిన నౌకలో క్రూడాయిల్ దిగుమతి అయింది. యుద్ధం మొదలైన తర్వాత హర్మూజ్ దాటిన మొదటి నౌక ఇదే. 1.35 లక్షల మెట్రిక్ టన్నుల క్రూడాయిల్ దిగుమతి అయింది.




VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, Rajahmundry, Kakinada, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

RNI No.52722/90 సంపుటి : 38 సంచిక : 144 విశాఖపట్నం, 13 మార్చి 2026 శుక్రవారం E-mail : vspnews@gmail.com పేజీలు : 8 వెల : రూ.2.00

## సంపద సృష్టికి అన్ని అవకాశాలు ఉపయోగించుకోవాలి

### చంద్రబాబు



**అమరావతి, విశాఖ సమాచారమ్, మార్చి 12 :** నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు.

"రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే" అని చంద్రబాబు అన్నారు. ⏭ తరువాయి 2లో..



## పార్లమెంట్: ఎల్‌పీజీ కొరతపై దద్దరిల్లిన ఉభయ సభలు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా నెలకొన్న ఎల్‌పీజీ (వంటగ్యాస్) సిలిండర్ల తీవ్ర కొరత, పెరుగుతున్న ధరలపై గురువారం పార్లమెంటు ఉభయ సభలు దద్దరిల్లాయి. పెరుగుతున్న సామాన్యుడి కష్టాలపై కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు నిరసన గళం విప్పగా, మరోవైపు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చకు దారితీసి, తీవ్ర వాగ్వాదాల మధ్య వీగిపోయింది. కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే దేశంలో ఇంధన సంక్షోభం ముదిరిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. 'హోర్ముజ్ జలసంధి దిగ్బంధం వల్ల ఖతార్, అబుదాబి నుంచి రావాల్సిన చమురు, గ్యాస్ దిగుమతులు నిలిచిపోయాయి. ఈ యుద్ధం ముంచుకొస్తుందని తెలిసినా ప్రభుత్వం ఎందుకు అప్రమత్తం కాలేదు?' అని ఆయన ప్రశ్నించారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు కనిపిస్తున్నాయని, గృహ అవసరాల సిలిండర్ కోసం 25 రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నోట్ల రద్దు, కరోనా సమయాల్లోనూ ప్రభుత్వం ఇలాగే బుకాయించిందని, ఇప్పుడు కూడా అదే బాటలో సాగుతోందని విమర్శించారు.

కేవలం గ్యాస్ మాత్రమే కాకుండా, యుద్ధ ప్రభావం వల్ల 60 వేల టన్నుల బాస్మతీ ఎగుమతులు నిలిచిపోయాయని, మందుల తయారీకి వాడే ముడిపదార్థాల ధరలు 30 శాతం పెరగడంతో

మిగతా 2లో

## యుద్ధం వేళ..

### ఇరాన్‌తో చర్చించిన భారత్



**న్యూఢిల్లీ:** హోర్ముజ్ జలసంధి వద్ద దాడులు పెరుగుతున్న వేళ ఇరాన్‌తో నౌకాయాన భద్రతపై భారత్ చర్చించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చితో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో నౌకాయాన భద్రత, ఎనర్జీ సెక్యూరిటీపై చర్చించినట్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ మీడియాకు తెలిపింది.

ప్రపంచ చమురు వాణిజ్యానికి కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతున్న పరిస్థితి, సముద్ర రవాణాకు ప్రమాదాలు పెరుగుతున్న సమయంలో ఈ చర్చలు జరిగాయి. ఆ మార్గం ద్వారా నౌకలు సురక్షితంగా ప్రయాణించటం, చమురు సరఫరా స్థిరంగా కొనసాగటం వంటి అంశాలపై కేంద్రీకృతమైందని ఈ చర్చలు జరిగినట్లు భారత విదేశాంగ అధికార ప్రతినిది రణ్‌ధీర్ జైస్వాల్ చెప్పారు.

ఇరు దేశాల విదేశాంగ మంత్రులు పలుసార్లు సంప్రదింపులు జరిపారని జైస్వాల్ తెలిపారు. "గత కొన్ని రోజుల్లో భారత విదేశాంగ మంత్రి, ఇరాన్ విదేశాంగ మంత్రి మధ్య పలుసార్లు సంభాషణ జరిగింది. చివరిసారిగా జరిపిన చర్చలో నౌకాయాన భద్రత, భారత ఎనర్జీ భద్రతకు సంబంధించిన అంశాలు చర్చించాం. ఇంకా మేము ఏమి చెప్పినా తొందరపాటే అవుతుంది" అని తెలిపారు. పశ్చిమాసియా యుద్ధం వేళ హోర్ముజ్ జలసంధి వద్ద కూడా ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. ఇటీవలి జరిగిన దాడుల్లో పలు నౌకలు దెబ్బతినడంతో ప్రపంచ నౌకాయాన వ్యవస్థ, ఎనర్జీ సరఫరాపై అంతరాయాలు కలుగుతున్నాయి. మరోవైపు, ఇవాళ ⏭ తరువాయి 2లో..




## అమెరికాకు వణుకు పుట్టిస్తున్న ఇరాన్ మైన్లు!

**ఇరాన్ :** ఇరాన్ యుద్ధంలో ఇప్పుడు సముద్రపు మందుపాతరలు కీలకపాత్ర పోషించబోతున్నాయా? అమెరికా నౌకాదళం కోసం ఇరాన్ సముద్రంలో మైన్లు అమర్చిందా? హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ఈ నయా బాంబులపైనే ఆధారపడిందా? అందుకే ట్రంప్ ఇప్పుడు సముద్రపు మందుపాతరల గురించి మాట్లాడుతున్నారా? అమెరికా కాంగ్రెస్ ఇచ్చిన నివేదిక ఇప్పుడు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఇరాన్ వద్ద 5,000 నుంచి 6,000 వరకు నౌకాదళ మైన్లు ఉన్నాయని ఈ రిపోర్ట్ బాంబు పేల్చింది. అవసరమైతే ప్రపంచంలో అత్యంత కీలకమైన ఇంధన మార్గాల్లో ఒకటైన హోర్ముజ్ జలసంధిలో నౌకాయానాన్ని అడ్డుకునే సామర్థ్యం ఇరాన్‌కు ఉందని ఆ నివేదిక చెబుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకోవడానికి ఇరాన్ క్షిపణుల కంటే నౌకాదళ మైన్లపైనే ఎక్కువగా ఆధారపడిందని తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి చాలా తక్కువ లోతుతో ఉండటంతో పాటు, అక్కడి నౌకాయాన మార్గాల వెడల్పు 2 మైళ్లు మాత్రమే. దీంతో ఈ మార్గంలో ⏭ తరువాయి 2లో..

## ఎల్‌పీజీ కష్టాలకు త్వరలో విముక్తి

### మంత్రి సురేష్ గోపి





**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా కలవరపెడుతున్న ఎల్పీజీ (వంటగ్యాస్) కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టింది. 'హోర్ముజ్ జలసంధి' వద్ద నెలకొన్న ఉద్రిక్తతలు, సరఫరా అవరోధాల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలలో గ్యాస్ దిగుమతులను పునరుద్ధరించేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. త్వరలోనే గ్యాస్ కొరత సమస్య ఒక కొలిక్కి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ బుధవారం పార్లమెంటులో వివరణ ఇచ్చారని సురేష్ గోపి తెలిపారు. జలసంధి వద్ద నెలకొన్న దౌత్యపరమైన సున్నిత అంశాల దృష్ట్యా, అన్ని వివరాలను బహిర్గతం చేయలేమని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా వివిధ దేశాధినేతలతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చల ఫలితంగా కొత్త సరఫరా మార్గాలు తెరుచుకుంటున్నాయని, త్వరలోనే అదనపు నిల్వలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఆస్పత్రులు, శ్మశాన వాటికలు వంటి అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు ⏭ తరువాయి 2లో..



## నా ధైర్యం మీరే.. నా బలం మీరే : వైఎస్ జగన్

**తాడేపల్లి, విశాఖ సమాచారమ్, మార్చి 12 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

ఆ ట్వీట్‌లో 'నా ధైర్యం మీరే...నా బలం మీరే...నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు...ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు.' అని పేర్కొన్నారు. గురువారం పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలి రావడంతో పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ⏭ తరువాయి 2లో..

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం




**వాషింగ్టన్:** అంతర్జాతీయ వాణిజ్య రంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెరతీశారు. విదేశీ తయారీ రంగంలో అనుసరిస్తున్న 'అనుచిత వాణిజ్య విధానాలపై' విచారణ చేపట్టాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. ఈ జాబితాలో భారత్ సహా ప్రపంచంలోని 16 ప్రధాన ఆర్థిక వ్యవస్థలను చేర్చడం గమనార్హం. అమెరికా పారిశ్రామిక రంగాన్ని కాపాడుకునేందుకు, విదేశాల నుంచి వస్తున్న మిగులు ఉత్పత్తిని అడ్డుకునేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల ట్రంప్ విధించిన సుంకాలను నిలిపివేస్తూ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో, ఈ కొత్త విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జామీసన్ గ్రీర్ బుధవారం ఈ విచారణలపై అధికారిక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని 'సెక్షన్ 301' కింద ఈ విచారణలు ప్రారంభించనున్నారు. దీనివల్ల భవిష్యత్తులో భారత్ వంటి దేశాల నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై భారీగా పన్నులు మోపే అవకాశం ⏭ తరువాయి 2లో..



## ఏపీలో పొంచి ఉన్న వంట గ్యాస్ కొరత

**విజయవాడ, విశాఖ సమాచారమ్, మార్చి 12 :** ఏపీలో వంట గ్యాస్ కొరత పొంచి ఉంది. రాష్ట్రంలో గ్యాస్ నిల్వలు నిండుకున్నాయి. ఇక 5 రోజులకు మాత్రమే గ్యాస్ నిల్వలు ఉన్నాయని కలెక్టర్ల సదస్సులో అధికారులు ⏭ తరువాయి 2లో..

## ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తక వివాదం

### ఆ ముగ్గురిపై సుప్రీం కఠిన చర్యలు



**దిల్లీ:** జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పాఠ్య పుస్తకంలో న్యాయవ్యవస్థలో నెలకొన్న అవినీతి గురించి వివాదాస్పద పాఠాన్ని రచించిన ముగ్గురు నిపుణులపై సుప్రీంకోర్టు కఠిన చర్యలు తీసుకుంది. ఆ ముగ్గురినీ దూరంగా ఉంచాలని కేంద్రాన్ని, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించింది. న్యాయవ్యవస్థలో అవినీతిపై రాసిన వివాదాస్పద పాఠాన్ని ప్రచురించినందుకు ఎన్‌సీఈఆర్‌టీ సుప్రీంకోర్టుకు బేషరతుగా క్షమాపణ కోరడంతో పాటు ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. వివాదాస్పద పాఠాన్ని ప్రొఫెసర్ మైకేల్ డానియన్ నేతృత్వంలో సుపర్ణా దివాకర్, అలోక్ ప్రసన్న కుమార్‌లతో కూడిన బృందం రూపొందించిందని ప్రధాన న్యాయ మూర్తి ⏭ తరువాయి 2లో..

విశాఖ సమాచారమ్
శుక్రవారం 13-3-2026

# ఇది దేశభక్తి కాదు.. బాధ్యత లేకపోవడం!

భారత్ టీ-20 వరల్డ్ కప్ గెలుపు సంబరాల పేరుతో అర్ధరాత్రి నగరంలో జరిగిన హంగామా సాధారణ ప్రజలకు ఎలా ఇబ్బందిగా మారింది? దేశభక్తి పేరుతో జరిగే ఈ ఉత్సాహం బాధ్యతగా మారాఓనే ప్రశ్నలను లేవనెత్తే విశ్లేషణాత్మక కథనం. మొన్న టీం ఇండియా, టీ-20 వరల్డ్ కప్ 2026 గెలిచిందని హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా హడావిడి మొదలైంది. భారత్ గెలిచిందనే ఆ గెలుపు సంబరాలు అర్ధరాత్రి రోడ్ల మీద సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగితే ఎలా? ఇది నిజంగా దేశభక్తి సంబరాలా.. లేక బాధ్యత లేకుండా జరిగే ఉన్మాదమా? సంబరాల పేరుతో అర్ధరాత్రి చేసిన హంగామాలో అర్జెంట్ పని కోసం బయటికి వచ్చి ఇబ్బంది పడ్డ ఒక సామాన్యుడి ఆవేదన..

అర్ధరాత్రి నగరం ఒక్కసారిగా కేకలతో మేల్కొంది. భారత జట్టు టీ-20 వరల్డ్ కప్ గెలిచిందనే వార్త బయటికి రాగానే వందలాది మంది యువకులు గుంపులుగా చేరి రోడ్ల మీదకి వచ్చేశారు.. జెండాలు ఊపుతూ, బైకలతో రేసులు పెడుతూ, నినాదాలు చేస్తూ 'విన్నింగ్ సెలబ్రేషన్స్' పేరుతో సెక్రటే రియట్ ప్రాంతానికి చేరుకున్నారు.. దీంతో ఆ పరిసరాలు ఆ ప్రాంతం మొత్తం పార్టీ గ్రౌండ్‌గా మారిపోయింది. యువత రోడ్ల మీద భారత్ మాతా కి జై అంటూ అరుస్తూ, కేకలు వేస్తూ, వీడియోలు తీసుకుంటూ తిరిగారు..

ఏ అవసరం కోసం బయటకు వచ్చాడో..?

కానీ అదే సమయంలో, ఒక సాధారణ మనిషి ఎలాంటి సెలబ్రేషన్ కోసం బయటికి రాలేదు.. ఆ జనంలో తన ఇంట్లో ఎవరికో ఆరోగ్యం బాగోలేక మందులు తీసుకురావాల్సి బయటకు వచ్చినవారు ఉన్నారో, లేక రాత్రి ఉద్యోగం షిఫ్ట్ ముగించుకుని ఇంటికి వెళ్లాలనుకున్న వారు ఉన్నారో.. పొట్టకూటి కోసం జోమోటో, స్విగ్గి, రాపిడో వంటివి చేస్తున్నవారు ఎందరో తెలీదు.. అతనికి ఆ రాత్రి క్రికెట్ గెలుపు కన్నా ముఖ్యమైనది తన పని, తన కుటుంబం. కానీ ఈ సెలబ్రేషన్స్ కారణంగా రోడ్లు మాత్రం బ్లాక్ అయ్యాయి. బైకలు రోడ్డు మధ్యలో నిలిపివేయబడ్డాయి. యువకులు నడిరోడ్డులో డ్యాన్సలు చేస్తున్నారు.. కేకలు, హార్న్‌ల శబ్దం, ఆ గోల మధ్య 'ఒక్కసారి వెళ్లనివ్వండి' అని చెప్పడానికి కూడా అవకాశం లేకుండా గుంపులతో నిండిపోయాయి. అతను నిలబడి చూస్తూ ఉండిపోయాడు. ఎవరికో ఒకరి ఆనందం.. ఇంకొకరి ఇబ్బందిగా మారిపోయిన క్షణం అది.

పోలీసులకు ముందస్తు ప్రణాళిక లేదా?

ఒక క్రికెట్ మ్యాచ్ గెలిచిందనే కారణంతో అర్ధరాత్రి రోడ్ల మీద ఇంత హంగామా చేయడం ఇదే మొదటి సారి కాదు.. ముందుగానే ఇలాంటి గుంపులు చేరే అవకాశం ఉందని తెలిసినా సరైన నియంత్రణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? పోలీసులకు ముందస్తు ప్రణాళిక లేని కారణంగా పరిస్థితి క్రమంగా పరిస్థితి అదుపు తప్పింది. చూస్తుండగానే గుంపులు పెరిగాయి.. అరుపులు, గోల ఎక్కువయ్యాయి. చివరికి పోలీసులు అక్కడికి చేరుకోని పరిస్థితిని చక్కదిద్దాలని ప్రయత్నించినా కుదరలేదు.. పరిస్థితి పూర్తిగా నియం త్రణ తప్పడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. కొద్దిసేపటి క్రితం వరకు 'సెలబ్రేషన్' పేరుతో అరుస్తున్న వాళ్లు ఒక్కసారిగా పరుగులు పెట్టారు.. అయితే, పరిస్థితి పూర్తిగా చేయి దాటే దాకా ప్రభుత్వం ఎందుకు చూస్తూ ఉండాలి? పరిస్థితి అదుపు తప్పిన తర్వాత లాఠీఛార్జ్ చేయడం మాత్రమే పరిష్కారమా? ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు ప్రణాళిక ఎందుకు ఉండదా? మ్యాచ్‌లు గెలుస్తూనే ఉంటాయి. సెలబ్రేషన్స్ జరుగుతూనే ఉంటాయి. కానీ సాధారణ ప్రజల ఇబ్బంది పడుతూనే ఉండాలా..? తోటి సమాజం, ప్రభుత్వం అలోచించాలి.

సాధారణ మ్యాచ్‌ను ఉన్మాదంగా మార్చి..

నిజానికి రెండు దేశాల మధ్య జరిగిన ఒక క్రికెట్ ఒక మ్యాచ్ మాత్రమే.. ఆటగాళ్లు ఆడారు, ఒక టీమ్ గెలిచింది, ఇంకో టీమ్ ఓడిపోయింది. అంతే. కానీ మన దగ్గర మాత్రం ఈ సాధారణ మ్యాచ్‌ని కూడా ఒక జాతీయ ఉన్మాదంగా మార్చే అలవాటు పెరుగుతోంది. ఒక్కసారి ఆలోచించండి. దేశం ఏదైనా యుద్ధంలో గెలిచిందా? దేశ సరిహద్దుల్లో ఉన్న సమస్యలు ఒక్కసారిగా పరిష్కార మయ్యాయా? పెట్రోల్ రేట్లు తగ్గాయా? గ్యాస్ ధరలు పడిపోయాయా? దేశం మీద ఉన్న లక్షల కోట్ల అప్పు తీరి పోయిందా? ప్రజల జీవితాలు ఒక్కసారిగా మారిపోయాయా? రైతుల సమస్యలు పోయాయా? నిరుద్యోగం తగ్గిపోయిందా? ఏమాత్రం కాదు.. సాధారణ ప్రజల జీవితాల్లో ఏ మార్పూ రాలేదు.. కానీ ఒక క్రికెట్ మ్యాచ్ గెలిచిందని అర్ధరాత్రి రోడ్ల మీద పడి అరవడం, బైకలతో రేసులు పెట్టడం, ట్రాఫిక్ అడ్డుకోవడం ఇది దేశభక్తి కాదు. ఇది బాధ్యత లేకపోవడం.

ఇంత ఉత్సాహం సమస్యలపై చూపుతారా?

మన సమాజంలో యువతకు నిజమైన సమస్యల మీద ఇంత ఉత్సాహం కనిపించదు.. రైతు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఇంత జనం రోడ్ల మీద కనిపించరు.. నిరుద్యోగం పెరిగినప్పుడు ఎవ్వరూ అర్ధరాత్రి వరకు నినాదాలు చేయరు.. ధరలు పెరిగినప్పుడు ఎవ్వరూ రోడ్ల మీదకి రారు.. కానీ ఒక క్రికెట్ మ్యాచ్ గెలిచిందంటే మాత్రం ఉన్మాదంలా సెల బ్రేషన్స్ చేసుకుంటారు. దేశాన్ని ప్రేమించడం అంటే జెండా ఊపుతూ కేకలు వేయడం కాదు.. దేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆలోచించడం. సమాజం ముందుకు వెళ్లేలా ప్రశ్నించడం. ఇలాంటి క్రికెట్ మ్యాచ్‌లు గెలుస్తూనే ఉంటాయి, సెలబ్రేషన్స్ జరుగుతూనే ఉంటాయి, లాఠీ ఛార్జ్‌లు కూడా కొనసాగుతూనే ఉంటాయి.. కానీ సాధారణ ప్రజల జీవితాలు మాత్రం అదే చోట నిలిచిపోతాయి. ఆనందం తప్పు కాదు.. కానీ ఆ ఆనందం వల్ల ఇంకొకరి జీవితం క్షణం పాటు అయినా ఇబ్బందిగా మారితే.. అది నిజమైన సెలబ్రేషన్ అవుతుందా? ఆ రాత్రి నగరంలో చాలా చోట్ల గోల వినిపించింది. మన ఆనందం.. ఇతరులకు ఇబ్బంది కాకుండా ఉండే రోజు ఎప్పుడు వస్తుంది?

# అమెరికాను భయపెడుతున్న ఇరాన్ 'దోమల దండు'

అమెరికాను భయపెడుతున్న ఇరాన్ 'దోమప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్‌పై ఉక్కు పిడికిలి బిగించేందుకు ఇరాన్ ఓ ప్రత్యేక దళాన్నే సిద్ధం చేసింది. అయితే ఇది పూర్తిస్థాయిలో రంగంలోకి దిగలేదు. అమెరికా మూడు భారీ యుద్ధ విమాన వాహక నౌకలను గల్ఫ్ ప్రాంతానికి పంపినా.. అవి హర్మూజ్ వైపు వచ్చేందుకు తటపటాయిస్తున్నాయి. మరోవైపు ఐఆర్‌జీసీ మాత్రం అమెరికా నౌకలు ఎప్పుడు వచ్చినా అభ్యంతరం లేదని.. వాటికి తగిన సమాధానం చెబుతామని ప్రకటించింది. అగ్రదేశాల రక్షణ వ్యవస్థలను అలసిపోయేలా చేసే ఆయుధాలతో ఇరాన్ దళాలు హర్మూజ్ వద్ద సిద్ధంగా ఉన్నాయి.

ఏమిటీ మస్కిటో ఫ్లీట్..?

ఇరాన్ చిన్నపాటి ఫాస్ట్ బోట్స్ ఇప్పటి వరకు యుద్ధంలో ఎటువంటి ప్రభావం చూపలేదు. కానీ సముద్ర దిగ్బంధ వ్యూహంలో "మస్కిటో ఫ్లీట్"గా పిలిచే ఈ చిన్న పడవలదే కీలకపాత్ర. దాదాపు 10 టన్నుల బరువుతో ఉండే ఈ రకం ఫాస్ట్ బోట్స్ 1,500 వరకు ఇరాన్ ఐఆర్‌జీసీ నేవీ వద్ద ఉన్నాయి. టెహ్రాన్‌కు చెందిన భారీ నౌకలను ధ్వంసం చేశామని సంబరపడుతున్న అమెరికాకు ఇవి షాకిస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధంలో పీటీ బోట్ల వ్యూహాలను నేటి ఆధునిక యాంటీ షిప్ మిసైల్ బోట్లతో సమ్మిళితం చేసి ఇరాన్ వాడుతోంది. ఈ తరహా బోట్లు 300 వరకు ఉన్నట్లు అంచనా. నాసర్, కౌసర్ వంటి షార్ట్ రేంజి సూపర్ సోనిక్ గైడెడ్ క్షిపణులను వీటిపై అమర్చి వాడుతున్నారు. వీటితోపాటు తీర ప్రాంతాల నుంచి ప్రయోగించేలా ఘదెర్, జాఫర్, అబు మహదీ వంటి క్షిపణులున్నాయి. ఇక ఈ చిన్న బోట్లు స్మార్ట్‌మైన్స్‌ను అమర్చడం వంటివి కూడా చేయగలవు.

ఈ పడవలు కేవలం 50 లేదా 110 నాట్స్ వేగంతో ప్రయాణించగలవు. సముద్రంపై చురుగ్గా కదలగలవు. గుంపుగా ఈ చిన్నబోట్లు దాడి చేస్తే.. భారీ యుద్ధ నౌకల టార్గెటింగ్ వ్యవస్థలు కూడా సమస్యలను ఎదుర్కొంటాయి. కొన్నాళ్ల క్రితం హర్మూజ్‌లో జరిగిన యుద్ధ విన్యాసాల్లో 40 బోట్లు పాల్గొన్నాయి. వాస్తవానికి ఈ జలసంధి ఇరుగ్గా ఉండటంతో పెద్ద నౌకలు వేగంగా అవసరమైన దిక్కుకు మళ్లే అవకాశాలు లేవు. దీంతో అవి చిన్న బోట్ల దాడులకు ఎరగా మారే అవకాశాలు ఎక్కువ.

అన్‌మ్యాన్డ్ డ్రోన్ల బోట్లతో పెనుముప్పు..!

టెహ్రాన్ తయారు చేసిన చిన్నపాటి డ్రోన్ బోట్‌లు చమురు ట్యాంకర్లకు ప్రాణాంతకంగా మారాయి. ఇప్పటికే ట్యాంకర్లపై దాడుల్లో ఇవి పాల్గొన్నాయి. గతంలో ఉక్రెయిన్ కూడా ఇలాంటి బోట్లనే రష్యాపై వాడింది. ఇటీవల జనవరిలో ఐఆర్‌జీసీ విడుదల చేసిన వీడియోలో ఓ భూగర్భ స్థావరంలో పెద్ద సంఖ్యలో ఈ డ్రోన్‌బోట్లు ఉన్నాయి. ఇరాన్ దళాలకు అనుబంధంగా పనిచేసే హూతీలు ఇప్పటికే డ్రోన్ బోట్లను వినియోగించారు. చిన్న ఫైబర్‌గ్లాస్ లేదా చెక్క పడవలను మానవ రహిత బోట్లుగా తీర్చిదిద్దారు. ఇప్పటికే కువైట్ వద్ద సోనాంగ్ నమిబే, ఇరాక్ సమీపంలో సేఫ్‌సీ విష్ణు, జెఫిరోస్ ట్యాంకర్లపై వీటిని ప్రయోగించినట్టు అనుమానిస్తున్నారు.

అజదార్‌ను అదుపు చేయడం కష్టం..

ఇక ఇరాన్ దళాల వద్ద అజదార్ అనే మానవ రహిత అండర్ వాటర్ వెహికల్ కూడా ఉంది. ఇది నాలుగు రోజులపాటు 600 కిలోమీటర్ల రేంజిలో గస్తీ కాయగలదు. అవసరమైతే నౌకలపై దాడి కూడా చేస్తుంది. దీనిని సైలెంట్ కిల్లర్‌గా వ్యవహరిస్తారు. అమెరికా నౌకలే లక్ష్యంగా అభివృద్ధి చేశారు. వీటిని గగనతలం నుంచి గుర్తించి ధ్వంసం చేయడం చాలా కష్టం. ఇరాన్ పన్నుతున్న ఈ వ్యూహాలు అమెరికా-ఇజ్రాయెల్ ఖర్చును గణనీయంగా పెంచుతాయి. హర్మూజ్‌పై అవి పట్టు సాధించడం అంత సులువేం కాదన్న స్థితిని తీసుకొస్తాయి. ల దండు'..

# మూత్రపిండాల వైఫల్యానికి కారణాలు - జాగ్రత్తలు: (ప్రపంచ కిడ్నీ దినోత్సవం, 12-03-2026, సందర్భంగా)



మూత్రపిండాలు శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి, ఇవి అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి, వీటిలో వ్యర్థ ఉత్పత్తులు మరియు అదనపు ద్రవాన్ని తొలగించడం, రక్తంలో నీరు మరియు ఖనిజాలను సమతుల్యం చేయడం. రక్తపోటును నియంత్రించడం మరియు ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడటం. మీ మూత్రపిండాలు

ఈ విధుల్లో దేనినీ చేయలేకపోతే, మీ మూత్రపిండాలు దెబ్బతిన్నాయని మరియు మీకు మూత్రపిండాల వైఫల్యం ఉందని అర్థం. మనం మూత్రపిండాల వైఫల్యానికి కారణమేమిటి, దాని లక్షణాలు మరియు దానిని ఎలా నిర్ధారిస్తారు మరియు చికిత్స చేస్తారు అనే విషయాలను గురించి తెలుసుకుందాం.

మూత్రపిండాల వైఫల్యం అంటే ఏమిటి?

మూత్రపిండాలు మీ వెనుక వైపు మరియు ఎగువ ఉదర ప్రాంతంలో పక్కటెముకల కింద ఉన్న బీన్ ఆకారపు అవయవాలు. మూత్రపిండాలు రక్తాన్ని ఫిల్టర్ చేసి శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని మరియు వ్యర్థాలను తొలగించే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు, అది మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ ప్రకారం, మీ మూత్రపిండాలలో 85-90 శాతం సాధారణంగా పనిచేయనప్పుడు, మీకు మూత్రపిండాల వైఫల్యం ఉందని అర్థం. మూత్రపిండాల వైఫల్యం దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి యొక్క చివరి దశ.

మూత్రపిండాల వైఫల్యానికి కారణాలు:

మూత్ర విసర్జన సమస్యలు:

శరీరం మూత్రాన్ని తొలగించలేనప్పుడు, శరీరంలో విషపదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది మరియు మూత్రపిండాలు ఓవర్‌లోడ్ అవుతాయి.

మూత్ర విసర్జన తొలగింపుకు ఆటంకం కలిగించే పరిస్థితులు:

మూత్రపిండాల్లో రాళ్లు, విస్తరించిన ప్రోస్టేట్, మూత్ర నాళంలో రక్తం గడ్డకట్టడం మరియు మీ మూత్రాశయాన్ని నియంత్రించే దెబ్బతిన్న నరాలు.

మూత్రపిండాలకు తక్కువ రక్త ప్రవాహం:

మూత్రపిండాలకు తక్కువ రక్త ప్రవాహం ఉన్నప్పుడు మూత్రపిండాల వైఫల్యం కూడా సంభవిస్తుంది. మూత్రపిండాలకు రక్త ప్రవాహాన్ని ప్రభావితం చేసే కొన్ని పరిస్థితులలో గుండెపోటు, నిర్జలీకరణం ఉన్నాయి. గుండె జబ్బులు, కాలేయ వైఫల్యం, సెప్సిస్, అధిక రక్తపోటు మరియు తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్య ఉన్నాయి.

మూత్రపిండాల వైఫల్యానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి, అవి

భారీ లోహాల వల్ల కలిగే విషపదార్థాల ఓవర్‌లోడ్, ఇన్ఫెక్షన్, మూత్రపిండాలలో మరియు చుట్టూ రక్తం గడ్డకట్టడం, మల్టిపుల్ మైలోమా, లూపస్ (ఒక దీర్ఘకాలిక ఆటో ఇమ్యూన్ వ్యాధి), వాస్కులైటిస్ (మీ రక్త నాళాలలో వాపు-ఇన్ఫ్లమేషన్ కలిగించే ఒక పరిస్థితి), గ్లోమెరులోనెఫ్రిటిస్ (అనేది మూత్రపిండాలలో ఉండే చిన్న ఫిల్టర్లైన గ్లోమెరులి వాపునకు గురికావడం), కొన్ని యాంటీబయాటిక్స్, డయాబెటిస్, కీమోథెరపీ మందులు, స్క్లెరోడెర్మా (శరీర రోగనిరోధక వ్యవస్థ అతిగా కొల్లాజెన్ అనే ప్రోటీన్‌ను ఉత్పత్తి చేయడం వల్ల వచ్చే ఒక దీర్ఘకాలిక పరిస్థితి), హెమోలిటిక్ యురేమిక్ సిండ్రోమ్ (అనేది రక్త కణాలు నాశనం కావడం, రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం, మరియు మూత్రపిండాలకు తీవ్రమైన నష్టం కలగడం వంటి లక్షణాలతో కూడిన తీవ్రమైన పరిస్థితి), థ్రోంబోటిక్ థ్రోంబోసైటోపెనిక్ పర్పురా (అనేది శరీరంలో రక్తం గడ్డకట్టే అరుదైన, తీవ్రమైన రక్త రుగ్మత).

మూత్రపిండాల వైఫల్య రకాలు:

తీవ్రమైన ప్రీరినల్ మూత్రపిండ వైఫల్యం:

మూత్రపిండాలకు తగినంత రక్త ప్రవాహం లేనప్పుడు ఈ రకమైన మూత్రపిండ వైఫల్యం సంభవిస్తుంది. తగినంత రక్త ప్రవాహం లేకుండా మూత్రపిండాలు రక్తం నుండి విషాన్ని ఫిల్టర్ చేయలేవు.

తీవ్రమైన అంతర్గత మూత్రపిండ వైఫల్యం:

ఒకటి లేదా రెండు మూత్రపిండాలకు ప్రత్యక్ష గాయం అయినప్పుడు తీవ్రమైన అంతర్గత మూత్రపిండ వైఫల్యం సంభవిస్తుంది. ఇది తీవ్రమైన రక్తస్రావం, మూత్రపిండ రక్తనాళాల అవరోధం. షాక్ మరియు గ్లోమెరులోనెఫ్రిటిస్‌కు దారితీస్తుంది.

దీర్ఘకాలిక ప్రీరినల్ మూత్రపిండ వైఫల్యం:

మూత్రపిండాలు ఎక్కువ కాలం పాటు తగినంత రక్త ప్రవాహాన్ని అందుకోనప్పుడు, అవి కుంచించుకుపోవడం ప్రారంభిస్తాయి మరియు అవి సరిగ్గా పనిచేయలేవు.

దీర్ఘకాలిక అంతర్గత మూత్రపిండ వైఫల్యం:

మూత్రపిండాలు దీర్ఘకాలికంగా దెబ్బతిన్నప్పుడు, ఇది దీర్ఘకాలిక అంతర్గత మూత్రపిండ వైఫల్యానికి కారణమవుతుంది.

దీర్ఘకాలిక పోస్ట్-రినల్ మూత్రపిండ వైఫల్యం:

మూత్రపిండాలను నిరోధించే మూత్ర నాళంలో అడ్డంకులు ఏర్పడి, తీవ్రమైన మూత్రపిండాల నష్టాన్ని కలిగించినప్పుడు దీర్ఘకాలిక పోస్ట్-రినల్ మూత్రపిండ వైఫల్యం సంభవిస్తుంది.

మూత్రపిండ వైఫల్య దశలు:

దశ 1- ఈ దశలో, మీరు ఎటువంటి లక్షణాలను మరియు సమస్యలను గుర్తించలేరు. ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం ద్వారా మూత్రపిండ వైఫల్యాన్ని నిర్వహించవచ్చు.

దశ 2- ఈ దశలో, మూత్రపిండాలకు శారీరక నష్టం ఎక్కువగా కనిపిస్తుంది
కానీ తేలికపాటి రూపంలో ఉంటుంది.

దశ 3- ఈ దశలో, మూత్రపిండాలు మధ్యస్థంగా పనిచేస్తాయి, అంటే అవి సరిగ్గా పనిచేయడం లేదు. చేతులు మరియు కాళ్ళలో వాపు మరియు వెన్నునొప్పి వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి.

దశ 4- ఈ దశలో, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం లేదు మరియు రక్తహీనత, ఎముక వ్యాధి మరియు అధిక రక్తపోటు వంటి సమస్యలు రావడం ప్రారంభిస్తాయి.

దశ 5- ఈ దశలో, మూత్రపిండాలు పూర్తిగా పనిచేయవు మరియు లక్షణాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి, వీటిలో చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు మరియు వికారం ఉండవచ్చు.

మూత్రపిండాల వైఫల్యం యొక్క లక్షణాలు:

తక్కువ మొత్తంలో మూత్రం;
చెప్పలేని విధంగా శ్వాస ఆడకపోవడం;
కాళ్ళు, చీలమండలు మరియు పాదాలలో వాపు; ఛాతీలో నొప్పి;
అధిక అలసట; గందరగోళం;
ముక్కు నుండి రక్తస్రావం; వికారం;
కోమా; మూర్ఛలు; కడుపు నొప్పి;
విరేచనాలు; జ్వరం; వాంతులు;
వెన్నునొప్పి; బరువు తగ్గడం.

మూత్రపిండ వైఫల్య చికిత్స:

1. డయాలసిస్:

ఈ చికిత్సా విధానం మూత్రపిండాల పనితీరును నిర్వహించే యంత్రం సహాయంతో రక్తాన్ని ఫిల్టర్ చేసి శుద్ధి చేస్తుంది. డయాలసిస్ మూత్రపిండాల వైఫల్యాన్ని నయం చేయదు.

2. మూత్రపిండ మార్పిడి:

మూత్రపిండ మార్పిడి మరొక చికిత్సా విధానం. మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స మూడు నుండి నాలుగు గంటల పాటు నిర్వహిస్తారు. సర్జన్ (నెఫ్రాలజిస్ట్) ఆరోగ్యకరమైన దాతలనుండి స్వీకరించి మూత్రపిండాలను మన శరీరంలో ఉంచిన తర్వాత, అది వ్యర్థాలు మరియు విష పదార్థాలను ఫిల్టర్ చేయడం ప్రారంభిస్తుంది.

మూత్రపిండాల వైఫల్య నివారణ:

ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి. క్రమం తప్పకుండా సంపూర్ణ ఆరోగ్య తనిఖీలు చేయించుకోండి. మధుమేహం మరియు అధిక రక్తపోటును నియంత్రించండి.

మీ కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు వ్యాధి తీవ్రతను తగ్గించడానికి ఆహార నియమాలు మరియు జీవనశైలి మార్పులు చాలా కీలక పాత్ర పోషిస్తాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా సోడియం, పొటాషియం, మరియు ఫాస్ఫరస్ స్థాయిలను నియంత్రించుకోవాలి.

కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన సూచనలు:

1. ఆహార నియమాలు

తక్కువ సోడియం (ఉప్పు): రక్తపోటును అదుపులో ఉంచడానికి ఉప్పును చాలా తక్కువగా వాడాలి. పచ్చళ్లు, అప్పడాలు, చిప్స్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి.

పొటాషియం నియంత్రణ: కిడ్నీ సమస్యలు ఎక్కువగా ఉన్నప్పుడు అరటిపండ్లు, నారింజ, బంగాళాదుంపలు మరియు టమోటాలు వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితం చేయాలి. వీటికి బదులుగా ఆపిల్స్, బెర్రీలు, ద్రాక్ష వంటివి తీసుకోవచ్చు.

ప్రోటీన్ పరిమితి: కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ఎక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల వాటిపై భారం పెరుగుతుంది. కాబట్టి చికెన్, మటన్ వంటి మాంసాహారాన్ని తగ్గించి, వైద్యుని సలహా మేరకు తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి.

ఫాస్ఫరస్ తగ్గించడం: పాల ఉత్పత్తులు, కూల్ డ్రింక్స్ మరియు పప్పు ధాన్యాలలో ఫాస్ఫరస్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది, కాబట్టి వీటిని కూడా పరిమితం చేయాలి.

2. వ్యాయామం

కిడ్నీ రోగులు కఠినమైన వ్యాయామాలు చేయకూడదు. తేలికపాటి వ్యాయామాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి:

నడక : ప్రతిరోజూ 20-30 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం చాలా మంచిది.

యోగా: ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

సైక్లింగ్: కండరాలకు శక్తినిచ్చేలా తేలికపాటి సైక్లింగ్ చేయవచ్చు.

3. ఇతర ముఖ్యమైన జాగ్రత్తలు

నీటి వినియోగం: కిడ్నీ వైఫల్యం ఏ దశలో ఉందో దాన్ని బట్టి నీరు ఎంత తాగాలో డాక్టర్ నిర్ణయిస్తారు. శరీరంలో వాపులు ఉంటే నీటిని పరిమితం చేయాల్సి ఉంటుంది.

మందుల వాడకం: నొప్పి నివారణ మందులు (Painkillers NSAIDs) కిడ్నీలకు చాలా ప్రమాదకరం. డాక్టర్ సలహా లేకుండా ఏ మందులూ వాడకండి.

ధూమపానం మరియు మద్యం: వీటిని పూర్తిగా మానేయడం వల్ల రక్తనాళాలు దెబ్బతినకుండా ఉంటాయి.

ముఖ్యమైన అంశాల సారాంశం:

నిర్వచనం: మూత్రపిండాలు తమ పనితీరులో 85-90% కోల్పోయినప్పుడు దానిని కిడ్నీ వైఫల్యం అంటారు.

ప్రధాన కారణాలు: మూత్ర విసర్జనలో ఆటంకాలు (రాళ్లు, ప్రోస్టేట్ సమస్యలు).
రక్త ప్రసరణ తగ్గడం (గుండె జబ్బులు, నిర్జలీకరణం).
డయాబెటిస్ మరియు అధిక రక్తపోటు (బీపీ).
ఇన్ఫెక్షన్లు మరియు కొన్ని రకాల మందుల ప్రభావం.

కిడ్నీ ఆరోగ్య సూచికలు (ఝఎ ఋశ్రీబవం):

రక్త పరీక్షల్లో ఈ క్రింది సాధారణ స్థాయి విలువలను గమనించడం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు:

సీరం క్రియాటినిన్:
పురుషులు: 0.74 - 1.35 mg/g
స్త్రీలు : 0.59 - 1.04 mg/g
అల్బుమిన్/క్రియాటినిన్ mg/g
పురుషులు: < 17 mg/g
స్త్రీలు: < 25 mg/g

చికిత్స మరియు నివారణ:

1. డయాలసిస్: ఇది తాత్కాలికంగా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ మాత్రమే, ఇది వ్యాధిని పూర్తిగా నయం చేయదు.
2. కిడ్నీ మార్పిడి: దెబ్బతిన్న కిడ్నీ స్థానంలో ఆరోగ్యకరమైన దాత నుండి తీసుకున్న కిడ్నీని అమర్చడం.
3. నివారణ: మధుమేహం (ఱఋఎ౮వం) మరియు రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడం.
సరిపడా నీరు త్రాగడం.
వైద్యుని సలహా లేకుండా పెయిన్ కిల్లర్స్ వాడకపోవడం.

మీ రిపోర్టులలో క్రియాటినిన్ స్థాయిలు పెరిగినా లేదా పైన పేర్కొన్న లక్షణాలు (వాపులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది) కనిపించినా వెంటనే నెఫ్రాలజిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం.

కిడ్నీల విషయంలో అశ్రద్ధ వద్దు.

అందరూ ప్రాథమిక దశలోనే అప్రమత్తంగా ఉండాలి.

**డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు, మాజీ రిజిస్ట్రార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం,**
**మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విశాఖపట్నం.**

## ఘనంగా వైఎస్ఆర్సిపి జెండా ఎగుర వేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గురువారం నాడు అనంతగిరి మండల కేంద్రంలో 15 సంవత్సర ము లు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో మండలంలో 24 పంచాయతీలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ ఆధ్వర్యంలో జండా ఎగరవేశారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ లోపేతంకే ప్రత్యేక కృషి చేయాలని ఆయన అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో ప్రజల అండదండలు ఉంటాయని రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సర్పంచులు. ఎంపీటీసీలు. జడ్పిటిసిలు కైవాసం చేసుకుంటారని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూరు గంధన్న దొర. ఎంపీపీ తడబారిక్ మితు ల. ఎంపీటీసీలు తవిటి నాయుడు. ఎస్ అశోక్. రంచాలా రాంబాబు. మాజీ ఎంపిటిసి నెగెలా గంగులు. సర్పంచులు కే సింహాద్రి. జె సన్నాసిరావు. గుబాయి రఘునాథ్. పి దేముడు. ఎం అప్పారావు. ఎస్ సన్యాసిరావు. ఎస్ పెంటమ్మ. తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు హాజరయ్యారు

## బాబు జగజీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించవద్దు ఎం ఆర్ పి ఎ



**విశాఖ సమాచారం :** తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో గల ఎస్సీ మాదిగ పేట ఎదురుగా బాబు జగజీవన్ రామ్ విగ్రహాన్ని ఆర్ అండ్ బి కాళీ ప్రదేశంలో 2005 సంవత్సరంలో సుమారు 22 సంవత్సరాల క్రితం నెలకొల్పడం జరిగింది నాటినుండి నేటి వరకు బాబు జగజీవన్ రామ్ జయంతి మరియు వర్ధంతి జరుపుకోవడం జరుగుతూ ఉంది ఇలా ఉండగా మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించాలంటూ గోలి శ్రీనివాసరావు అనే వ్యక్తి విగ్రహం నా స్థలంలో ఉంది దాన్ని తొలగించాలని కోర్టుకు వెళ్లడంతో విగ్రహం తొలగించాలంటూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని విగ్రహం తొలగింపు విషయంలో అధికారులు త ర్జనభర్జనలు మొదలు పెట్టారు ఈ నేపథ్యంలో తాళ్లపూడి ఎం ఆర్ పి ఎస్ సభ్యులుమరియు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బయ్యారపు రాజేశ్వరరావు తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గడ్డం వినోద్ సమావేశమై ఎమ్మార్వో ఆఫీసుకి పోలీస్ స్టేషన్ కి గ్రహాన్ని తొలగించవద్దని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బయ్యారపు రాజేశ్వరరావు మాట్లాడుతూ విగ్రహము ఉన్న ప్రదేశం ఆర్ అండ్ బి స్థలములోనే తప్ప,గోలి శ్రీనివాసరావు ది కాదని!ఆ స్థలము నాదని చెప్పడంలో అంతర్య వేమిటో?తెలియదని కావున సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని తగు న్యాయం చేయవలసిందిగా మాదిగ లు కోరుచున్నామని అన్నారు,ఈ కార్యక్రమం లో రాచర్ల చిట్టిబాబు, కొండ్రు రామయ్య, రాచర్ల విష్ణు, జొన్నకూటి కుమార్ రాజా, కొడమంచిలి విజయ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఇబ్బందులుదృష్ట్యా మంచినీటి చలివేంద్రం ఏర్పాటు



మార్చి నెల ప్రారంభం నుండే భానుడి ప్రతాపం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో వేసవి కాలం ఎండ వేడిలో అలసిపోయిన బాటసారులకు, గ్రామ ప్రజానీకానికి చల్లని మంచినీరు అందించడమే ముఖ్య ఉద్దేశమని తాళ్లపూడి పంచాయతీ సెక్రటరీ ఎం సుభద్ర తెలిపారు. తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం ఎదురుగా కొత్త బస్టాండ్ లో కొత్త కుండలతో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడగాల్పుల నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వ సలహా మేరకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సాంప్రదాయకంగా మట్టి కుండలలోని నీరు ఆరోగ్యానికి మంచిదని ఆమె తెలిపారు.

## సొసైటీ ఇసుక ర్యాంపుల తనఖీ చేసిన ఎమ్మార్వో



**తాళ్లపూడి: విశాఖ సమాచారం ప్రతినిధి :**తాళ్లపూడి మండలంలో ఉన్న పలు బోట్స్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంప్ లను తనిఖీ చేసిన తహసీల్దార్ లక్ష్మీ లావణ్య. ఈ సందర్భంగా యువ ప్రెస్ టీం సభ్యులతో ఆమె మాట్లాడుతూ ర్యాంపులకు సంబంధించిన వర్క్ ఆర్డర్ లను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఇసుక లోడ్ అయిన ప్రతి లారీ కి టార్పాలిన్ కట్టాలని, అలాగే ప్రతి ట్రిప్పుకు తప్పకుండా బిల్ ఇవ్వాలని హెచ్చరించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ర్యాంపులు సమీపంలో రోడ్డుపై పడి ఉన్న ఇసుకను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.

## సాలూరు టౌన్ మండల పరిధిలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సాలూరు విశాఖ సమాచారం :** సాలూరు మండలం మామిడిపల్లి గ్రామములో వైసిపి మండల అధ్యక్షులు సువ్వాడ శ్రీనివాసరావు నాయకత్వముల వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారము మండల మరియు పట్టణ ప్రాంతము లో వేడుకలు నిర్వహించారు మామిడి పిల్లి గ్రామములో రాజశేఖర్ రెడ్డి శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బాల బాలికలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి వైసిపి మండల నాయకులు సువ్వాడ రామకృష్ణ వైసీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు మువ్వల ఆదియ సాంబ పుట్నూరు రమణ వైసిపి నాయకులు పాల్గొన్నారు సాలూరు పట్టణములో బోసు బొమ్మ సెంటర్ వద్ద స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి శిలా విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు



వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైసిపి సాలూరు పట్టణ అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు వైసీపీ నాయకులు గిరి రఘు ఈశ్వరరావు 25 వార్డ్ కౌన్సిలర్ టి రమణ పాచిపెంట ఎంపీపీ బి ప్రమీల పాచిపెంట మండలం వైఎస్ఆర్సిపి నాయకులు పాచిపెంట చినబాబు వైసీపీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల అరకొర వేతనాలు పెంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** ఆంధ్ర యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద జరుగుతున్నటువంటి అతిథి అధ్యాపకుల నిరసన దీక్ష 26 రోజుకు చేరింది. ఆంధ్ర యూనివర్సిటీ అతిథి అధ్యాపకుల వేతనాలు 45 వేల నుంచి 54 వేల వరకు, ప్రయోగశాలకు 24000 పెంచినట్టుగా ఆంధ్ర యూనివర్సిటీ అధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ పెంపు రోజుకి 300 రూపాయలుగా ఉన్నది . ఇది అరకొరగా పెంచినట్టుగా ఉన్నది.

అదే విధంగా 2018లో ఇచ్చినటువంటి ఉత్తర్వులు 45000 గా ఉన్నది సుమారుగా 8 సంవత్సరాలు గడుస్తున్న ప్రస్తుతం 9,000 కే 6 నెలలకి పెంచడం అనేది విడ్డూరంగా ఉన్నదని అతిథి అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్నీ యూనివర్సిటీలు నెల వారీగా ఇస్తున్నా ఆంధ్ర యూనివర్సిటీలో మాత్రమే అతిథి అధ్యాపకులకు ఆరు నెలలకు వేతనాలు చెల్లిస్తూ వివక్షత చూపిస్తున్నారు. అందుకు 54,000 ఒక నిదర్శనం. అదే విధంగా నెక్స్ట్ ఎకడమిక్ ఇయర్ కి ఇంటర్వ్యూలు నిర్వహిస్తానని అతిధి అధ్యాపకులను భయపెడుతున్న సంగతి తెలుస్తుంది. మేము ఫైన్ మాన్ కమిటీతో వీడియో రికార్డింగ్ తో సెలెక్ట్ అయిన మమ్మల్ని మరల ఇంటర్వ్యూలు చేయటం అనేవి సమంజసం కాదు . అతిథి అధ్యాపకుల సంఘం నోటిఫికేషన్ విడుదలను వ్యతిరేకిస్తుందని, రివ్యూస్ కి మాత్రమే అంగీకరిస్తామని ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులకు తెలియ చేస్తున్నాము. మేము ప్రతి సంవత్సరం ఇంటర్వ్యూ మరియు రివ్యూస్ ద్వారా మాత్రమే ఇక్కడ కొనసాగుతున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. అతిధి ఆధ్యాపకుల విషయాన్ని శాసన సభలో కూడా ప్రస్తావించినందున అందరికీ న్యాయం చేసే విధంగా నెలవారీ జీతాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ అధికారులను తిరిగి కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ ఎం సురేష్, మేడం డాక్టర్ శేషు, ప్రసాద్, కోమలి , చందన , రజిని, ప్రియాంక , రమ్య , సునీత, త్రినాథ్ , దాస్ , శిరీష్ , విక్రమ్ , నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ ఈఈటి -2026 అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

**- ఏప్రియల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ లో బి.టెక్ డిగ్రీ కోర్సులలో (సెల్ఫ్ - సపోర్టింగ్ విధానం) ప్రవేశానికి ఏయూఈఈటీ-2026 నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు.

మోడ్లో AUEET-2026 కోసం దరఖాస్తు రిజిస్ట్రేషన్ మరియు ప్రాసెసింగ్ ఫీజుగా రూ. 1,200/-చెల్లించాలి. SC,ST,PWD అభ్యర్థులు రూ. 1,000/- పరీక్ష రుసుముగా చెల్లించాలని, ఏప్రియల్ 30వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షను ఆన్లైన్ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి ఏడు నగరాలలో పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్షను మే 10వ తేదీన నిర్వహిస్తారు, హాల్ టికెట్లను మే 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. కోర్సుల వివరాలు, కోర్సు ఫీజు ఇతర వివరాలతో కూడిచ బ్రోచర్ను వెబ్సైట్లో ఉంచారు. www.audoa.andhrauniversity.edu.in సందర్శించవచ్చు.

దరఖాస్తుకు సంబంధించిన ముఖ్య తేదీల వివరాలు...

1 ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ ప్రారంభం 13-03-2026

2 ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 30-04-2026

3 రూ. 750/- ఆలస్య రుసుముతో ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 05-05-2026

4 వెబ్సైట్ నుండి హాల్-టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవడం 07-05-2026

5 ప్రవేశ పరీక్ష తేదీ & సమయం (ఆఫ్లైన్) 10-05-2026 (10.00 2 11.30 A.M)

6 ప్రిలిమినరీ కీ విడుదల తేదీ 11-05-2026

7 ప్రిలిమినరీ కీపై అభ్యంతరాలను స్వీకరించడానికి చివరి తేదీ 13-05-2026

8 2 2 3 14-05-2026, 10 A.M

9 ఫలితాల ప్రచురణ తేదీ 14-05-2026,


ప్రవేశాల సంచాలకులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాఖ సమాచారం: ప్రతినిధి (శివ కృష్ణ)** : దివంగత మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి ఆశయాల సాధన మరియు పేద ప్రజల అభివృద్ధి కోసం 2011 మార్చి 12 న తారీఖున స్థాపించిన ప్రజల పార్టీనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని కొవ్వూరు నియోజకవర్గ వైకాప సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. అంతేకాకుండా పేద ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. కొవ్వూరులో వైకాపా పార్టీ కార్యాలయం నందు గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు అనేక విజయాలు పోరాటాల మధ్య ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజల పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఆనందం వ్యక్తం చేశారు. 16 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీని మరింత బలోపితం చేసి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి ని చేసి ఆయన అడుగుజాడలలో మనందరం కలిసికట్టుగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంకుపర్తి భూములపై సమగ్రత జరిపించాలి



**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట పంచాయితీ పరిధిలోగల సంకుపర్తి గ్రామంలో గత 15 ఏళ్ల క్రితం విశాఖపట్నం నుండి వచ్చిన గిరిజనేతరుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి మారుతి పట్నాయక్. బుజ్జి అనే అసామీలు కలసి కుమ్మక్కై ఆదివాసి గిరిజనులు తాత ముత్తాతల కాలం నుండి మూడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అయితే మారుతీ పట్నాయక్. బుజ్జ అనే వ్యక్తులు మారుమూల కొండ ప్రాంతం అయినా సంకుపర్తి గ్రామంలో ఏదో పెద్ద ఆలోచనతో అక్కడున్న భూములు చూసి అమాయక గిరిజనుల మంచితనాన్ని ఆసరాగా ఆసరాగా తీసుకుని ఆడపిల్లలు రెస్టారెంట్లు. కాటేజీలు. రిసార్ట్స్ నిర్మించి వ్యాపారం లావాదేవుల కొరకు అమాయక గిరిజనులకు మోసం చేసి వారి వ్యవసాయ భూముల పై ఆ అమాయక గిరిజనులకు మద్యం పట్టించి ఆశలు చూపించి వారి చేతుల మీద 100. 50 రూపాయలు పెట్టి నిరక్షరాసులైన గిరిజనుల వేలిముద్రలు వేయించి ఆ భూములు రిజిస్ట్రేషన్ చేసినట్టుగా తప్పుడు ఆధారాలు చూపిస్తున్నారు ఇలా గిరిజనుల జీవితాలతో ఆడుకుంటున్నారు శంకుపూర్తి భూములు గిరిజనుల కొన్నట్లుగా అభం శుభం తెలియని అమాయకులను మోసం చేస్తున్నారు అందుకు అనంతగిరి మండల తాసిల్దార్ వారు ఆ భూములపై సమగ్ర దర్యాప్తు జరిపించి శంకుపర్తి గిరిజనులకు వారి భూములు వారికి ఇప్పించి వారికి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ అరకు తెలుగుదేశం పార్టీఇన్చార్జి మరియు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సి యారి దోను దొర. పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పాంగి రవీంద్ర. అనంతగిరి మండలం క్లస్టర్ ఇన్చార్జి పాంగి సందీప్( బాబి ) లు గురువారం నాడు డిమాండ్ చేస్తున్నారు.

## సాయిరాం మందిరం వద్ద అన్న సమారాధన



**సాలూరు విశాఖ సమాచారం** పాచిపెంట మండలం కర్రివలస గ్రామంలో సాయిరాం మందిరం వద్ద గురువారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు సాయిరాం గురు స్వామి చినబాబు మాట్లాడుతూ ఆలయం నిర్మాణం ప్రతి లక్ష్మివారం వృద్ధులు వికలాంగులు సీనియర్ సిటిజెన్స్ భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు సమాధానం కార్యక్రమానికి పంచాయతీ పరిధిలో ఉన్న భక్త బృందం తీర్థప్రసాదాలు స్వీకరించారు

## హోటల్ యజమానులు కస్టమర్లకు మంచి ఆహార పదార్థాల అందించాలి




**సాలూరు విశాఖ సమాచారం** సాలూరు పట్టణ పరిధిలో హోటల్స్ టిఫిన్ సెంటర్లో హోటల్ యజమానులు కస్టమర్లకు మంచి ఆహార పదార్థాలు తయారు చేసి అందించాలని మున్సిపల్ కమిషనర్ టి రత్నకుమారు తెలిపారు సానిటీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మున్సిపల్ సిబ్బంది హోటల్స్ కి వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు హోటల్ యజమానులు సాలూరు మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్స్ నిషేధించామని హోటల్ యజమానులు కస్టమర్లకు అరటి ఆకులలో భోజనం పెట్టాలని అన్నారు హోటల్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు హోటల్స్ ముందు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకొని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్ లో వేయాలని అన్నారు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వాటిని తీసుకుంటారని తెలిపారు కస్టమర్లకు కల్తీ లేకుండా నెంబర్ వన్ ఆయిలు వాడాలని సూచించారు హోటల్ యజమానులు తయారుచేసిన వంట పదార్థాలను మున్సిపల్ సిబ్బంది పరిశీలించారు

## ఓపెన్ సోర్స్ టూల్స్‌తో గ్రాఫిక్ డిజైన్

గ్రాఫిక్ డిజైన్, వీడియో ఎడిటింగ్, వెబ్ డెవలప్‌మెంట్ వంటి పనులకు అడోబ్ క్రియేటివ్ క్లౌడ్ పెట్టింది పేరు. ఇందులో బోలెడన్ని టూల్స్ ఉంటాయి. అయితే దీని ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కానీ అవే పనులు చేసిపెట్టే ఉచిత, ఓపెన్ సోర్స్ టూల్స్ ఎన్నో అందుబాటులో ఉన్నాయి. అలాంటి కొన్ని ఉచిత ప్రత్యామ్నాయాలు ఇవిగో..**లింక్‌స్కేప్**ఇదో ప్రొఫెషనల్ క్వాలిటీ వెక్టర్ గ్రాఫిక్ సాఫ్ట్‌వేర్. అడోబ్ ఇలస్ట్రేటర్‌కు బదులుగా వాడుకోవచ్చు. విండోస్, మ్యాక్ ఓఎస్, లైనక్స్ మీద పనిచేస్తుంది. ఇలస్ట్రేషన్లు, ఐకన్స్, లోగోస్, డయాగ్రామ్స్, మ్యాప్స్, వెబ్ గ్రాఫిక్స్ వంటివి సృష్టించుకోవటానికి ప్రపంచవ్యాప్తంగా నిపుణులు, హాబీయిస్టులు దీన్ని ఉపయోగించుకుంటున్నారు. ప్యాత్స్, గ్రేడియెంట్స్, టెక్స్ట్ టూల్స్‌తో పూర్తిస్థాయిలో వెక్టర్లను ఎడిటింగ్ చేసుకోవచ్చు. సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఎస్‌వీజీ, సీఎస్‌ఎస్3 సేవలు పొందొచ్చు.

**కేడెన్‌లైవ్**

శక్తిమంతమైన వీడియో ఎడిటర్. అడోబ్ ప్రీమియర్ ప్రొ మాదిరిగా వాడుకోవచ్చు. మల్టీట్రాక్ టైమ్‌లైన్స్, కలర్ గ్రేడింగ్, ప్రాక్సీ ఎడిటింగ్, స్మూత్ ప్లేబ్యాక్ వంటి వాటితో ఆడియో, వీడియో క్లిప్స్‌ను తేలికగా కట్, ట్రిమ్, అరేంజ్ చేసుకోవచ్చు. ప్రాజెక్టులను రకరకాల ఫార్మాట్లలోకి ఎక్స్‌పోర్ట్ చేసుకునే వీలు కూడా ఉంది. పాత కంప్యూటర్ల మీద మంచి నైపుణ్యంతో పనులు చేసుకోవటానికి ప్రాక్సీ ఎడిటింగ్ టూల్ మంచి అవకాశం.

**పెన్‌పాట్**

ఇది ఓపెన్ సోర్స్ డిజైన్ సాఫ్ట్‌వేర్. డిజైనర్లు, డెవలపర్లను అనుసంధానం చేసే ఇందులో ప్రొటోటైపింగ్, యూఐ డిజైన్, కోడ్ వంటివన్నీ ఒకేచోట ఉంటాయి. వీటితో తేలికగా డిజైన్ చేసుకోవచ్చు. ఇన్‌స్పెక్ట్ ల్యాబ్ నుంచి డిజైన్లను సిద్ధంగా ఉన్న కోడ్‌లోకి మార్చగలదు. ఫ్లెక్స్ లేఅవుట్, గ్రిడ్ లేఅవుట్ వంటి ఫీచర్లు డిజైనర్లకు ఎంతగానో ఉపయోగపడతాయి.

**రాథెరపీ**

ఇది ఉచిత, ఓపెన్‌సోర్స్ ఫొటో ఎడిటింగ్ ప్రోగ్రామ్. డిజిటల్ కెమెరాలు తీసే రా ఇమేజ్‌లను బాగా ఎడిటింగ్ చేస్తుంది. అందంగా తీర్చిదిద్దుతుంది. ఎక్స్‌పోజర్, కలర్, నీడల వంటి వాటిని సవరించుకోవచ్చు. ఆయా అంశాలను హైలైట్ చేసుకోవచ్చు. ఒకరకంగా దీన్ని అడోబ్ లైట్‌రూమ్‌కు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు.

## దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయండి.

**స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టండి.**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం మార్చి 12: దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయాలని, 2025 - 26స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను, జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఆయన విఎంఆర్డిఏ హెరీనా చిల్డ్రన్ థియేటర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి. నల్లనయ్య, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, సిసిపి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ లో చేపట్టవలసిన పారామితులు, కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణలో జీవీఎంసీ కి మొదటి ర్యాంకు లక్ష్య సాధనకు అన్ని విభాగ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని ఆదేశించారు.




## కల్తీ పాల దుర్ఘటనపై సీబీఐ విచారణ

**రాజమహేంద్రవరం సిటీ:** కల్తీ పాల దుర్ఘటనపై నిజాలు నిగ్గు తేలాలంటే సీబీఐ విచారణ జరిపించాలని, ఒక్కొక్క బాధిత కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున నష్ట పరిహారం అందజేయాలని వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరంలో బొల్లినేని కిమ్స్ ఆసుపత్రిలో కల్తీపాల ఘటనతో చికిత్స పొందుతున్న బాధితులను వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావుతో కలసి పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉందని ఎద్దేవా చేశారు. అమరావతిలో నాటకాలు వేయడానికి టైం ఉంది కానీ చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, మంత్రి సత్యకుమార్‌లకు కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే సమయం లేదని ధ్వజమెత్తారు. ఈ ఘటనను ప్రభుత్వం యాక్సిడెంట్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందన్నారు. బాధితుల శాంపిళ్లు నేషనల్ ఫోరెన్సిక్ లేబొరేటరీకి ఎందుకు పంపలేదో తెలియడం లేదన్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలన్నారు. 160 లీటర్ల పాలు తీసుకొస్తే 20 కుటుంబాలు మాత్రమే ఎందుకు ఎఫెక్ట్ అయ్యాయనే విషయంపై స్పష్టత ఇవ్వాలన్నారు. పాలలో యూరియా కలిసిందా, ఫార్మాలిన్ కలిసిందా, గిట్టని వాళ్లు ఏమైనా పురుగుల మందు కలిపారా అన్న విషయాలు ఇప్పటివరకు స్పష్టం కాలేదన్నారు. బాధితుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా తయారైందని, ఈ ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ యాక్ట్ తీసుకొచ్చారని, ఆ చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. చిన్నారులు సైతం మృత్యువుతో పోరాడుతున్నారు. ల్యాబ్ నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతోందో తెలియడం లేదన్నారు. ఈ ఘటనలో ప్రభుత్వం హైడ్రామా ఆడుతోందన్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత హెరిటేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్లు విపరీతంగా పెంచిందన్నారు. ఈ ఘటనను కూడా వ్యాపారం కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నింటా కల్తీ రాజ్యమేలుతోందన్నారు. చంద్రబాబు హయాంలో తిరుమల లడ్డూకు సంబంధించి ఘీ ఫ్లేవర్ ఎన్‌హ్యాన్సర్స్ కొన్నారు అదీ కల్తీయేనన్నారు. ఈ వ్యవహారంలో బాధితులకు న్యాయం అందించడం కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు. తనిఖీల గురించి ప్రశ్నిస్తే ఫుడ్ సేఫ్టీ అధికారులు మాకు స్టాఫ్ లేరని చెప్పడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, నేతలు సప్పా ఆదినారాయణ, కాటం రజనీకాంత్, వాసంశెట్టి గంగాధర్, తిరగాటి దుర్గారావు, రొక్కం త్రినాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో బాణసంచా వినియోగం



**అమలాపురం:** బాణసంచా తయారీ దుకాణాల్లో వరుస ప్రమాదాలు చోటు చేసుకుని కూలీలు మృత్యువాత పడుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం వీటి తయారీపై ఆంక్షలు విధించింది. జిల్లాలో బాణసంచా తయారీని పూర్తిగా నిలుపుదల చేశామని అధికారులు చెబుతున్నా.. అది కాగితాలకే పరిమితమైంది. పలుచోట్ల మందుగుండు సామగ్రి లభ్యమవుతోంది. అమలాపురం, జనుపల్లి, కొత్తపేట, రావులపాలెం, గోపాలపురం, రాజోలు తదితర ప్రాంతాల్లో నిత్యం బాణసంచా తయారు చేస్తున్నారనేది బహిరంగ రహస్యం.

**రక్షణ చర్యలకు నిరాకరణ**

2025, అక్టోబరులో రాయవరంలో జరిగిన బాణసంచా పేలుళ్ల తర్వాత కలెక్టర్ జిల్లాలోని బాణసంచా తయారీదారులతో సమావేశం నిర్వహించారు. వారికి పెట్రోలియం ఎక్స్‌ప్లోజివ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ విభాగ అధికారులతో అవగాహన కల్పించారు. జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకుంటే అనుమతులను పునరుద్ధరిస్తామని చెప్పారు. దీనికి తయారీదారులు విముఖత చూపడంతో బాణసంచా తయారు చేసేందుకు అనుమతులు ఇవ్వలేదు. తయారీదారులు పలుమార్లు కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించినా ఆయన కుదరదని తేల్చి చెప్పారు. కొన్నాళ్లుగా అనధికారికంగా తయారీకి తెరలేపారు.

**పర్యవేక్షణ కొరవడి..**

బాణసంచా తయారు చేసే దుకాణాలపై రెవెన్యూ, పోలీసులు, అగ్నిమాపక, కార్మిక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలి. ప్రధానంగా పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో నిత్యం తనిఖీలు నిర్వహించాలి. ఎక్కడైనా ప్రమాదం జరిగితే తప్ప అధికారుల్లో చలనం రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత వారం రోజుల పాటు తనిఖీలు, కేసులతో హడావుడి చేసి తర్వాత మిన్నకుండిపోతున్నారు.

**ఇళ్లలోనే నిల్వ**

దీపావళి సందర్భంగా అమలాపురంలో 50కు పైగా దుకాణాలు ఏర్పాటు చేశారు. ముమ్మిడివరం, రామచంద్రపురం నియోజకవర్గాల్లో మరో 100 వరకు ఏర్పాటయ్యాయి. స్థానిక తయారీ కేంద్రాలతో పాటు శివకాశి నుంచి పెద్ద ఎత్తున బాణసంచా దిగుమతి చేసుకున్నారు. అమ్మకాలు జరపగా మిగిలిన సామగ్రిని ఇళ్లలోనే ఉంచేస్తున్నారు. వీటిని ఇళ్లలో భద్రపరచడం ప్రమాదకరం.

**చర్యలు తప్పవు**

**-రాహుల్ మీనా, జిల్లా ఎస్పీ**

జిల్లాలో బాణసంచా తయారీకి ఎవరికీ అనుమతులు లేవు. అనధికారికంగా ఎవరైనా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. కొన్నిచోట్ల అనధికారిక అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంది. తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయి.

## ‘తూర్పు’లో సగటున 19.35 మీటర్ల దిగువకు పడిపోయిన వైనం

**రాజమహేంద్రవరం :** గోదావరి నది చెంతనే ఉందని.. భూగర్భజలాల వృద్ధి బాగుంటుందని.. తాగునీటికి తూర్పుగోదావరి జిల్లాలో ఇబ్బంది ఉండదని అంతా భావిస్తుంటారు. అందుకు భిన్నమైన పరిస్థితి ఇక్కడ నెలకొంది. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోల్చితే ఇక్కడ ఆందోళనకరంగా భూగర్భజలాలు పడిపోయాయి.. కనిష్ఠంగా చాగల్లు మండలం మల్లవరంలో 1.83 మీటర్ల లోతులో నీటి జాడ ఉంటే.. గరిష్ఠంగా రాజానగరం మండలం వెలుగుబందలో 80.59 మీటర్లు తవ్వితే తప్ప ఉనికి కనిపించని దుస్థితి. మొత్తంగా జిల్లా సగటు 19.35 మీటర్లుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది.

**ఇంకేది కొంతే..**

జిల్లాలో గతయేడాదితో పోల్చితే 25.9 శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులోకి వచ్చిన జలాలనూ భూగర్భంలోకి మళ్లించలేకపోవడం మరో లోపం. వర్షం రూపంలో 68.71 టీఎంసీల జలాలు పడగా, అందులో కేవలం 6.18 టీఎంసీలు (9 శాతం) మాత్రమే భూమిలోకి మళ్లించగలిగాం. ఈ ఏడాది జనవరితో పోల్చితే ప్రస్తుతం 0.90 మీటర్ల కిందకు భూగర్భ జలాలు పడిపోయాయి. 2025తో సరిచూస్తే 0.56 మీటర్ల మేర తగ్గుదల.

**మండలాల వారీ పరిశీలిస్తే..**

3 నుంచి 8 మీటర్ల లోతులో భూగర్భ జలాలు: గోకవరం, కడియం, కొవ్వూరు, కపిలేశ్వరపురం, మండపేట, ఉండ్రాజవరం, రాయవరం

8 నుంచి 20 మీటర్లు : అనపర్తి, బిక్కవోలు, కోరుకొండ, రాజమహేంద్రవరం అర్బన్, సీతానగరం, గోపాలపురం, నిడదవోలు, పెరవలి, తాళ్లపూడి

20 మీటర్లకంటే దిగువన లోతు : రాజమహేంద్రవరం గ్రామీణం (45.17 మీటర్లు), రాజానగరం (40.47), రంగంపేట (21.79), చాగల్లు (32.59), దేవరపల్లి (24.60), నల్లజర్ల (45.46 మీటర్లు)తో ప్రమాదకర పరిస్థితుల్లో జలాలు ఉన్నాయి.

**కాకినాడ, కోనసీమలో మెరుగు..**

కాకినాడలో 8.59 మీటర్ల స్థాయిలో భూగర్భ జలాలుండగా, గతేడాదితో పోల్చితే 1.44 మీటర్ల మేర తగ్గుదల నమోదైంది. ః కోనసీమలో 3.3 మీటర్లతో ఊరటనివ్వగా, 0.09 మీటర్ల మేర పెరుగుదుల నమోదైంది.

**సమన్వయంతో ముందుకెళ్తేనే..**

జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉంది. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీత, ఇంకుడుగుంతలు, చెక్‌డ్యాంలు, ఫార్మ్‌పాండ్స్ నిర్మాణం చేపట్టాలి. చెరువుల్లో నీటి వనరులు పెంచేలా జలవనరులశాఖ చర్యలు అవసరం.

## గల్ఫ్ దేశాల్లో మోసపోయిన బాధితులకు ‘కేసీఎం’ బాసట

**రాజమహేంద్రవరం:** గల్ఫ్ దేశాలకు వెళ్తే ఏదో ఒక ఉపాధి దొరుకుతుందని.. జీవితం బాగుంటుందని ఆశ పడేవారిని కొందరు దళారులు, ఏజెంట్లు మోసగిస్తున్నారు. కోనసీమ జిల్లాలో తరచూ ఇవి వెలుగుచూస్తున్నాయి. దళారుల ఆటకట్టించేందుకు.. విదేశాలకు వెళ్లేవారికి అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అమలాపురంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిందే ‘కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం). దీని ద్వారా ప్రయోజనం పొందినవారి గురించి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వివరించారు. దీంతో సీఎం చంద్రబాబు ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో అమలుకు ఆదేశించారు.



ఇదీ కేసీఎం పనితీరు

కోనసీమలో ఏటా 20 మంది మోసపోతున్నట్లు గుర్తించిన కలెక్టర్ ఈ కేసీఎంను ఏర్పాటు చేశారు. తప్పుడు పత్రాలు/వీసాలతో విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నవారికి ఇది సాయం చేస్తుంది. సంస్థల ఆహ్వాన పత్రాలు, వీసాల వాస్తవికత పరిశీలించి వివరిస్తారు.

పీవోఈ, ఆర్‌పీవోలతో అనుసంధానం..

కేసీఎంతో హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్స్ ఆఫ్ ఇమ్మిగ్రెంట్స్.. విజయవాడ, విశాఖ, హైదరాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయాలు, 25 పాస్‌పోర్టు సేవా కేంద్రాలను అనుసంధానం చేశామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. నోడల్ అధికారిగా డీఆర్‌వో ఉంటారు. పోలీసు, ఇతర విభాగాల సిబ్బంది అయిదుగురు పనిచేస్తారు. లి కేసీఎం సేవలపై జిల్లాలోని సినిమా థియేటర్లలో రెండు నిమిషాల నిడివి ఉన్న వీడియో ప్రదర్శిస్తున్నారు.

## బిల్లులు అందక ఆగిన నిర్మాణాలు



**తాళ్లపూడి :** సొంత గూడు లేని నిరుపేదలకు గుర్తించి.. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు కట్టుకునేలా గతంలో తెదేపా ప్రణాళిక రూపొందించింది. తీరా నిర్మాణాలు ప్రారంభించే సమయానికి వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి రాగానే.. సర్వే చేయించి బకాయిల లెక్కలు తేల్చడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. ఈ ప్రకారం జిల్లాలో 20,227 మందికి రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉంది.

**మాటిచ్చి మొండి చేయి..**

అర్హులైన పేదలకు 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రూ.2 లక్షలు, మిగిలిన కులాలకు రూ.1.50 లక్షలు మేర ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఆ బకాయిలను చెల్లిస్తామని చెప్పడంతో లబ్ధిదారులు 2020 నుంచి అప్పులు చేసి మరీ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

**సర్వే చేసి లెక్క తేల్చినా..**

అయిదేళ్ల కాలంలో బిల్లులు అందకపోవడంతో విసిగిపోయిన లబ్ధిదారులు తమ వెతలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం స్పందించి యంత్రాంగాన్ని ఆదేశించడంతో మంజూరైన ఇళ్లు, ఎన్ని పూర్తయ్యాయి, బిల్లు బకాయిలు ఎంత ఉన్నాయి తదితర వివరాలను గృహ నిర్మాణ సంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి పంపించారు. వివరాలు0 ప్రభుత్వానికి నివేదించామని, నిధులు మంజూరు కావలసి ఉందని గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్.బుజ్జి తెలిపారు.

## బిక్కుబిక్కుమంటున్న గూడేలు.. పాఠశాలలకు సెలవులు

**ప్రత్తిపాడు :** పెద్దపులి జిల్లాను వీడనంటూ మళ్లీ కాకినాడ మన్యంలో హల్‌చల్ చేస్తోంది. పోలవరం జిల్లా బోర్నగూడెంలో మాటువేసిన బెబ్బులి ప్రత్తిపాడు మండలం ధారపల్లి జలపాతానికి చేరువలోని అభయారణ్యానికి చేరుకున్నట్లు అటవీ అధికారులు వీహెచ్‌ఎఫ్ ఆధారంగా దాని ఉనికిని బుధవారం గుర్తించారు. ధారపల్లి పరిసర ప్రాంతాలన్నీ ఎత్తైన కొండలు దట్టమైన అడవితో ఉండటంతో డ్రోన్ కెమెరా ద్వారా బెంగాల్ టైగర్‌ను బంధించడం వీలుకావట్లేదు. పులి రాకతో యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది. అటవీ, పోలీసు, రెవెన్యూ యంత్రాంగం హుటాహుటిన ధారపల్లి చేరుకున్నారు. ఆర్డీవో ఎన్.శ్రీధర్, తహసీల్దార్ సూర్యప్రభ, ధారపల్లి పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. జలపాతానికి వెళ్లే మార్గాలను మూసివేసినట్టు ఏలేశ్వరం ఎఫ్‌ఆర్‌వో దుర్గారామ్‌ప్రసాద్ తెలిపారు. సందర్శకులు ధారపల్లి రావద్దంటూ అధికారులు స్పష్టంచేశారు. పులి ఉన్న పరిసర గ్రామాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. డీఎఫ్ఓ ఎన్.రామచంద్రరావు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. జనావాసాల్లో పహారా కాసి పట్టుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



**ఇది పులి బాటేనా?**

పెద్దపులి 2022లో నెల రోజులకు పైగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో సంచరించింది. పలు పశువులను వేటాడింది. బోనులు పెట్టిఈనా చిక్కలేదు. చివరకు అదే నర్సీపట్నం మీదుగా అడవుల్లోకి వెళ్లిపోయింది. ఈ సారి సుమారు 650 కి.మీ. ప్రయాణించి వచ్చి రాయవరం మండలం కూర్మాపురం వద్ద పులి పట్టుబడింది. విశాఖ జూపార్కుకు తరలించి అక్కడ దాని మెడకు జీపీఎస్ ట్రాకర్‌ను ఏర్పాటు చేసి పాపికొండలు నేషనల్ పార్క్‌లో విడిచిపెట్టారు. ఆ ఏర్పాటే పులి నడకను చకచకా గుర్తిస్తోంది.

## ఇక్కడ పనిచేయాలంటే ‘హెల్మెట్’ పెట్టుకోవాల్సిందే!

**గొల్లప్రోలు :** బల్లపై పెచ్చులు పడిన ఈ చిత్రం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయ భవనం లోనిది. శిథిలస్థితికి చేరుకున్న ఈ భవనంలో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వ హిస్తున్నారు. ఇక్కడ బుధవారం ఒక్కసారిగా స్లాబు నుంచి కాంక్రీట్ పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో అక్కడే ఉన్న జూనియర్ అసిస్టెంట్ జైన బీబీ కాలికి స్వల్పగాయాలయ్యాయి. ఆమె తలపై పడి ఉంటే పరిస్థితి ఏంటని సహోద్యోగులు వాపోయారు. పాడుబడిన ఈ కార్యాలయ భవనం స్థానంలో కొత్తది నిర్మించడానికి 2011లో రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. స్థల వివాదంతో 14 ఏళ్లుగా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఉద్యోగులు అక్కడే పనిచేయాల్సి వస్తోంది. తమ ప్రాణాలకు భరోసా లేకుండా పోయిందని, ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సిబ్బంది కోరుతున్నారు.



## మొండి గోడల మధ్య విద్యాబోధన

**దేవరపల్లి:** పైకప్పు లేని పాఠశాల భవనం.. కేవలం మూడు తరగతి గదులు.. సుమారు 104 మంది విద్యార్థులకు బోధన.. నమ్మలేని ఈ నిజాన్ని చూడాలంటే గోపాలపురం మండలం గోపవరం ప్రాథమికోన్నత పాఠశాలకు రావాల్సిందే. చంద్రబాబు ప్రభుత్వంలో పాఠశాలల దుస్థితికి ఇది నిదర్శనంగా నిలిచింది. మండల కేంద్రానికి దాదాపు 20 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ స్కూల్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకూ విద్యాబోధన జరుగుతోంది.

**ఏడాదిన్నరగా..**

ఈ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో సుమారు ఏడాదిన్నర క్రితం అధికారుల ఆదేశాల మేరకు పైకప్పులను తొలగించారు. తొలగించిన శిథిలాలు ఎక్కడక్కడ ఉండిపోవడంతో ఇటీవల పాఠశాల నిర్వహణ నిధుల నుంచి ఉపాధ్యాయులు తొలగించారు. భవనాల పైకప్పులు తొలగించిన, వాటి నిర్మాణం గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. పాఠశాలలో రెండు భవనాలను దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ఇవి బీటలు తీసి, శ్లాబ్‌లు పెచ్చులూడి ప్రమాదకరంగా మారటంతో, వాటిని తొలగించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో భవనాలను పూర్తిగా తొలగించకుండా పైకప్పులను మాత్రమే తీసివేశారు. ఆ మొండి గోడల మధ్య దాదాపు 16 నెలలుగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఎండలు పెరిగిపోవడంతో మొండి గోడలపై ప్లాస్టిక్ బరకాలు వేసి తరగతులు నిర్వహిస్తున్నారు.

**రెండే మరుగుదొడ్లు**

ఈ పాఠశాలలో 104 మంది విద్యార్థులకు రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. వీటినే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులూ వినియోగిస్తున్నారు. కనీసం నీటి వసతి లేకపోవడంతో అవి అధ్వానంగా మారాయి. బాలుర మరుగుదొడ్డి తలుపు శిథిలమై వేలాడుతోంది. గదులు లేక ఆరు బయట వరండాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. బల్లలు లేక విద్యార్థులు నేలపై కూర్చుని చదువుకుంటున్నారు. ఉపాధ్యాయులూ సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వంట గది దుస్థితి**

మధ్యాహ్న భోజనం పథకంలో వంటలు చేయడానికి నిర్మించిన వంటశాల శిథిలావస్థకు చేరుకుంది. వంటశాలకు ఉన్న తలుపు పాడైపోవడంతో ఎలుకలు సంచరిస్తున్నాయని, కూరగాయలు, నిత్యావసరాలను పాడుచేస్తున్నాయని వంట ఏజెన్సీ మహిళలు వాపోతున్నారు. దాదాపు నాలుగేళ్ల క్రితం చేపట్టిన వంట షెడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది.

## ఫెలోషిప్ అందించనున్న ఎస్‌బీఐ




**బాలాజీ చెరువు (కాకినాడ సిటీ):** పల్లెల ప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యమనేది జగమెరిగిన సత్యం. యువత భాగస్వామ్యంతో దీన్ని ఆచరణలోకి తేచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూత్ ఫర్ ఇండియా పేరిట ఫెలోషిప్ అందిస్తోందని ఆ బ్యాంక్ గైగోలుపాడు శాఖ చీఫ్ మేనేజర్ అద్దంకి శివప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పల్లెసేవకు ముందుకు వచ్చే యువతను ఈ పథకం ద్వారా అన్ని విధాలా ప్రోత్సహించనుంది. దీనికి 21 నుంచి 32 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. 2026 అక్టోబర్ లోగా ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. 13 నెలలు కొనసాగే ఈ కార్యక్రమానికి ఎంపిక ప్రక్రియ వివిధ దశల్లో ఉంటుంది. దరఖాస్తులో ప్రాథమిక వివరాలు అందిస్తే రెండో దశలో ఆన్‌లైన్ అసైన్‌మెంట్‌లో సామాజిక సమస్యలపై వ్యాసాలు రాయడంతో పాటు వాటికి పరిష్కారం చూపే సూచనలు ఇవ్వాలి. తర్వాత వ్యక్తిగత ముఖాముఖి నిర్వహిస్తారు. ఆసక్తి కలవారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూయూత్‌ఫర్‌ఇండియా.ఓఆర్‌జీ అనే ఏప్రిల్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి.

**గౌరవ వేతనం**

ఎంపికై న వారికి నెలకు రూ.16 వేల గౌరవ వేతనం అందిస్తారు. ప్రయాణ ఖర్చులకు రూ.2 వేలు, ప్రాజెక్టు సమర్పణకు రూ.వెయ్యి అదనంగా చెల్లిస్తారు. ఫెలోషిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి రీఅడ్జస్ట్‌మెంట్ అలవెన్స్ రూ.50 వేలు ఇవ్వనున్నారు. ఫెలోషిప్ కాలంలో ఆరోగ్య, వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం ఉంటుంది.

**ప్రయోజనాలు**

జాతీయ స్థాయిలో పేరుపొందిన ఎస్‌బీఐ ఫౌండేషన్, స్వచ్ఛంద సంస్థలతో పనిచేసే అవకాశం లభిస్తుంది. గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, గ్రామీణుల జీవనోపాధుల్లో మార్పు తీసుకొచ్చేందుకు సేవారంగంలో ముందుకు వెళ్లాలనుకునే యువతకు ఇదో మంచి వేదికగా చెప్పవచ్చు. ఫెలోషిప్ పూర్తిచేసిన వారికి లభించే ధ్రువీకరణ పత్రాల ద్వారా భవిష్యత్తులో ఉత్తమ అవకాశాలు పొందవచ్చు.

## సచివాలయ సిబ్బందికి గాయాలు

**వై.రామవరం:** మండలంలోని చవిటిదిబ్బలు గ్రామం వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సచివాలయ సిబ్బంది గాయపడ్డారు. వై.రామవరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ పొత్తూరి సత్యనారాయణరెడ్డి, పి.యర్రగొండ గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పల్లాల విజయకుమారి ద్విచక్ర వాహనంపై విధుల నిర్వహణకు వై.రామవరం వైపు వస్తున్నారు. స్థానిక తహసీల్దార్ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొనడంతో రోడ్డు మీద పడిపోయి గాయపడ్డారు. అయినా వీరిని పట్టించుకోకుండా కారు వెళ్లిపోయింది. గమనించిన స్థానికులు చవిటిదిబ్బలు పీహెచ్‌సీకి తరలించగా, ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వై.రామవరం సీహెచ్‌సీకు తీసుకువెళ్లారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సై ఎస్.పృథ్వీ యాదర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ప్రమాదానికి కారకుడైన తహసీల్దార్ కారు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ బాధితులతో పాటూ సచివాలయాల సిబ్బంది యూనియన్ నేతలు కోరారు.

## పట్టాలెక్కిన రైల్వే పునరాభివృద్ధి పనులు

**రాజమహేంద్రవర :** గోదావరి మహాపుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజమహేంద్రవరంలోని ప్రధాన రైల్వేస్టేషన్ సమగ్ర పునరాభివృద్ధి(రీ-డెవలప్‌మెంట్) పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. మొదట కాలిబాట వంతెనల నిర్మాణ పనులు చేపడుతున్నారు. తర్వాత తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఆరో ప్లాట్‌ఫామ్ నిర్మాణం, అదనంగా ఎస్కలేటర్లు, లిఫ్టులు, ర్యాంపు పనులు దశలవారీగా చేపట్టనున్నారు.

**మూడేళ్ల కిందటే ప్రణాళికలు**

అమృత్‌స్టేషన్ పథకంలో భాగంగా భవిష్యత్తు అవసరాలకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు మూడేళ్ల కిందటే ప్రణాళికలు రూపొందించారు. రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు జరిగాయి. పశ్చిమవైపే కాక తూర్పు రైల్వేస్టేషన్ వైపు కూడా అభివృద్ధి చేసేలా కొత్త ప్రతిపాదనలు చేయడంతో మళ్లీ ప్రతిపాదనలు పంపించారు. రైల్వేస్టేషన్ సమగ్ర పునరాభివృద్ధి ప్రాజెక్టుకు గతేడాది జనవరిలోనే రైల్వే మంత్రిత్వశాఖ రూ.271.43 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే టెండర్ల ప్రక్రియలో జాప్యం జరిగింది.

**మూడు ఎఫ్‌వోబీల నిర్మాణం**

రైల్వేస్టేషన్‌లో పశ్చిమ టెర్మినల్ వైపు ఒకటో ప్లాట్‌ఫామ్ నుంచి తూర్పురైల్వేస్టేషన్ వైపు కొత్తగా నిర్మించనున్న ఆరో ప్లాట్‌ఫామ్‌ను కలుపుతూ ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా మూడు ఎఫ్‌వోబీలు నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం రెండు ఎఫ్‌వోబీల నిర్మాణాలకు చర్యలు చేపట్టారు.
ఒక ఎఫ్‌వోబీ ఒకటో ప్లాట్‌ప్లామ్ శివారు రైల్వే పార్సిల్ కార్యాలయం సమీపం నుంచి తూర్పువైపు రైల్వే సీఅండ్‌డబ్ల్యూ విభాగం సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కార్యాలయం ఉంటుంది.
ఆర్పీఎఫ్ స్టేషన్ నుంచి తూర్పురైల్వేస్టేషన్ వైపు వరకు మరోకటి నిర్మిస్తున్నారు.



**కార్యాలయాల తరలింపు**

ఈ పనుల నిమిత్తం ఆయా రైల్వే విభాగాల కార్యాలయాలు తరలిస్తున్నారు. ఇప్పటికే రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని తూర్పు బుకింగ్ కౌంటర్ వైపు, ఆర్పీఎఫ్ స్టేషన్‌ను రైల్వే మెయిల్ సర్వీసు(ఆర్ఎంఎస్) కార్యాలయం పాతభవనంలోకి తరలించారు. ప్రస్తుతం ఉన్న భవనం తొలగింపు పనులు చేపట్టారు. మరో ఎఫ్ఓబీకి సీఅండ్‌డబ్ల్యూ కార్యాలయాన్ని కొంత మేర తొలగించి పునాది పనులు మొదలుపెట్టారు.

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

- జిల్లాలో 2,42,536 మంది రైతులకు వర్తింపు
- జిల్లా వ్యాప్తంగా రూ.134.27 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి (విశాఖ సమాచారం బ్యూరో):**-అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.134.27 కోట్ల నిధులు 2,42,536 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గురువారం ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలోని 22,202 లబ్ధిదారులకు రూ.12.30 కోట్లు, చోడవరం నియోజకవర్గంలోని 51,269 లబ్ధిదారులకు రూ. 28.38 కోట్లు, వడ్డది మాడుగుల నియోజకవర్గంలోని 45,604 లబ్ధిదారులకు రూ.25,25 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలోని 35,147 లబ్ధిదారులకు రూ. 19.69 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలోని 39,302 లబ్ధిదారులకు రూ. 21.67 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలోని 15,364 లబ్ధిదారులకు రూ.8.54 కోట్లు, యలమంచిలి నియోజకవర్గంలోని 33, 648 లబ్ధిదారులకు రూ. 18.45 కోట్లు వెరసి జిల్లాలో మొత్తం 2,42,536 లబ్ధిదారులకు రూ. 134.27 కోట్లు 3వ విడత అన్నదాత సుఖీభవ, 22వ విడత కిసాన్ నిధులు విడుదల కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రకటన లో తెలిపారు.

## పెందుర్తి నియోజకవర్గం రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఇటీవల ఎం.పీ సి.ఎం రమేష్ ప్రస్తావించిన పనులకు నేడు రైల్వే శాఖ టెండర్ ప్రకటన**

**అనకాపల్లి(విశాఖ సమాచారం బ్యూరో):** -రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ఇటీవల జరిగిన రైల్వే సమీక్ష సమావేశంలో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రత్యేకంగా ప్రస్తావించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించిన నేపథ్యంలో రైల్వే శాఖ చర్యలు ప్రారంభించింది. ఆ మేరకు సంబంధిత పనుల కోసం నేడు టెండర్లను ఆహ్వానించింది. పెందుర్తి - సింహాచలం నార్త్ రైల్వే మార్గం వద్ద శర్మ శక్తి నగర్ ప్రజలు స్మశాన వాటికకు సులభంగా చేరుకునేలా రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి డాక్టర్ సి.ఎం రమేష్ డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు జనరల్ మేనేజర్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనపై రైల్వే అధికారులు తక్షణమే స్పందించి రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఈస్ట్ కోస్ట్ రైల్వే ద్వారా టెండర్ ప్రకటన విడుదల చేశారు. ఈ పనికి సుమారు రూ.1.72 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి సుమారు 12 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ నిర్మాణం పూర్తయిన అనంతరం శ్రమ శక్తి నగర్ ప్రాంత ప్రజలకు స్మశాన వాటికకు వెళ్లేందుకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన మార్గం అందుబాటులోకి రానుంది. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ చొరవతో ఈ పనికి శ్రీకారం చుట్టబడిందని కూటమి నాయకులు పేర్కొన్నారు.

## మాడుగులలో ఘనంగా వైయస్సార్ సిపి 16వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వి.మాడుగుల,(విశాఖసమాచారం):**-మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాడుగుల మండల వైయస్సార్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ సీఎం, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివంగతి నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముత్యాల నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆయన చేతుల మీదుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. వైయస్సార్ అమర్ రహే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధన కోసం ఆయన పాదాల చెంత 2011 మార్చి 12న పురుడుపోసుకున్న ప్రజల పార్టీనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పార్టీ ప్రారంభించబడిన 16 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక పోరాటాలు అనేక విజయాలు పార్టీ చవిచూసిందని తెలిపారు. పోరాటాల మధ్య పుట్టి ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజల పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. 16వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులందరికీ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. 16వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజా రామ్, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు వేమవరపు రామధర్మజ( పెదబాబు ), టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనాధు శ్రీనివాసరావు( దేవరపల్లి శ్రీను ), జవ్వాది వరహాలు, వైఎస్ఆర్సిపి యూత్ లీడర్ తాముల ప్రేమ్ కుమార్ ( బబ్లూ ) మరియు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలి



**అనకాపల్లి ప్రతినిధి, ( విశాఖ సమాచారమ్ ప్రతినిధి):** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం నూకాంబిక జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పీలా నాగ శ్రీను అన్నారు. మంగళవారం ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న నూకాంబిక అమ్మవారి జాతర 18 న కొత్త అమావాస్య పండగతో పాటు 19న ఉగాది ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు నెల రోజుల పాటు ఏప్రిల్ 17 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో నెల రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర పండగగా గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన దగ్గరుండి రెండవ ఏటా ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రతినిధిగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర చేతుల మీదగా అమ్మవారికి పట్టు వస్త్రాలను 18వ తేదీన సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే తాటకు పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు జరిగిందన్నారు. అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట గడచిన ఎనిమిదో తేదీన జరిగిందని అప్పటినుండి అమ్మవారి మూల విరాట్ కు దర్శనాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమరశెట్టి రామ్ కి పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నెల పండుగ ఉత్సవాలపై ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. సాధారణ భక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టి స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ దీపాలతో ఆలయంతో పాటు వంద అడుగుల రాజగోపురం కూడా రంగులతో అలంకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు సుధారాణి, ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,యర్రవరపు సంతోషి కుమారినాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి హుండి లెక్కింపు

- **రూ. 27,11,713 నగదు, 11 గ్రాములు బంగారం, 550 గ్రాములు వెండి రాబడి**



**అనకాపల్లి , (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):** ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు ద్వారా హుండి ద్వారా జనవరి 8 నుండి మార్చి 11 వ తేదీ వరకు మొత్తం 62 రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను బుధవారం నాడు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము మండపములో హుండీ లెక్కించారు. లెక్కింపులో నగదుగా రూ. 27,11,713 లు, 11 గ్రాములు బంగారం, 550 గ్రాములు వెండి వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవాదాశాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు,యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, హుండీల లెక్కింపు లో దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్



**నక్కపల్లి (విశాఖ సమాచారం):-** మండలం లోని గొడిచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల నిండిన ఆడపిల్లలకు క్యాన్సర్ వ్యాధి రాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ఎంపీడీవో భవాని,నక్కపల్లి మండలం ఎక్స్ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లల నారాయణరావు,ఐ టి డి పి ఇన్చార్జ్ బొండాడ రవిశంకర్,గెడ్డమూరి రమణ, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 108 అడుగుల బృహత్తర శివపార్వతుల విగ్రహానికి ఘనంగా భూమిపూజ



**నర్సీపట్నం (విశాఖ సమాచారం):**-నర్సీపట్నంలో "సృష్టి క్షేత్రం" పేరిట పెద్ద చెరువు మధ్యలో నిర్మించనున్న 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహానికి ఘనంగా భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, ఆయన కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవా దత్ ఈ అద్భుతమైన విగ్రహాన్ని తీర్చిదిద్దుతుండగా, అక్కడికి చేరుకునేందుకు ప్రత్యేక వంతెనను కూడా నిర్మిస్తున్నారు. చిన్నప్పటి నుంచి శివునిపై ఉన్న అపారమైన భక్తితో తన కుమారుడు విజయ్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడమే తన ఆఖరి కోరిక అని, ఇందుకు ఎవరి వద్ద విరాళాలు తీసుకోనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లంబసింగి వచ్చే పర్యాటకులు నర్సీపట్నం కూడా వస్తారని, తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెంది స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన నిర్మాణంలో ఎవరూ రాజకీయాలు చేయవద్దని కోరిన ఆయన, అందరి సహకారంతో ఏడాదిలోపే పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల సూర్యకుమారి,రాజేష్ బాబు చేతుల మీదుగా తీర్థయాత్ర బస్సుల పునఃప్రారంభోత్సవం

- **జండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎం వి ఆర్ సతీమణి సూర్య కుమారి తనయుడు రాజేష్ బాబు**
- **భక్తుల కోసం ఎంవిఆర్ తీర్థయాత్ర బస్సుల పునఃప్రారంభం**
- **కొప్పాక గ్రామ భక్తులతో బయలుదేరిన బస్సులు**
- **భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు**
- **ఆధ్యాత్మిక ఉత్సాహంతో ప్రారంభమైన తీర్థయాత్ర**



**అనకాపల్లి (విశాఖ సమాచారం):**-ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే ఎంవిఆర్ భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్ర బస్సులను మరలా పునఃప్రారంభించారు. ఈ మేరకు గురువారం స్థానిక నర్సింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం ముందు, వివిధ పవిత్రక్షేత్రాలకు వెళ్లే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధ్యాత్మిక యాత్రలు చేయాలనే ఉద్దేశంతో పాత వాటితో పాటు కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ఎం.వి.ఆర్ సతీమణి ముత్యాల సూర్య కుమారి తనయుడు రాజేష్ బాబు లచేతులమీదుగా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. దీనిలో భాగంగా, మండలంలోని కొప్పాక గ్రామానికి చెందిన భక్తులతో ఘనంగా బయలుదేరాయి. భక్తులు వివిధ పవిత్రక్షేత్రాలను దర్శించుకునేలా అన్ని సౌకర్యాలతో ఈ యాత్రను ఏర్పాటు చేసినట్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పాక గ్రామస్థులు మాట్లాడుతూ, భక్తుల ఆధ్యాత్మిక అభిలాషలను నెరవేర్చే విధంగా తీర్థయాత్ర ఏర్పాట్లు చేయడం పట్ల ఎం.వి.ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎం.వి.ఆర్ సతీమణి - తనయుడు భక్తులతో తీర్థయాత్రకు బయలుదేరిన ప్రత్యేక బస్సులను సూర్య కుమారి-రాజేష్ బాబు లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారు, యాత్ర సాఫల్యంగా సాగాలని ఆకాంక్షించారు.

**భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు:**

తీర్థయాత్రకు వెళ్లే భక్తుల కోసం ప్రయాణ సమయంలో టిఫిన్, స్నాక్స్, భోజనం మరియు తాగునీటి వంటి ఏర్పాట్లు కూడా చేసినట్లు వారు తెలిపారు. భక్తులు సౌకర్యంగా, సంతోషంగా యాత్ర పూర్తి చేసుకునేలా అన్ని విధాలా ఏర్పాట్లు చేయడం ప్రత్యేకంగా నిలిచిందనే చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎంవిఆర్ సేవలను భక్తులు కొనియాడారు. తీర్థయాత్ర బస్సులు మరలా ప్రారంభం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంవిఆర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన సేవలు అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు తో పాటు గాలి శ్రీను,, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఖ్యాతిని దశదిశలా చాటేలా "సృష్టి క్షేత్రం"



**చింతకాయల విజయ్**

**నర్సీపట్నం (విశాఖ సమాచారం):**-నర్సీపట్నంలో "సృష్టి క్షేత్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణం ఎంతో చారిత్రాత్మకమైనదని, ఈ ప్రాజెక్టు పూర్తయితే నర్సీపట్నం ఖ్యాతి దేశ నలుమూలలా వ్యాపిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఉద్ఘాటించారు. స్థానికంగా జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నీటిలో పద్మం ఆకారంలో నిర్మించే వంతెనపై శివపార్వతులు కొలువై ఉండేలా ఈ అద్భుత ఘట్టానికి రూపకల్పన చేశామన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవా దత్, వంతెన నిర్మాణాన్ని ఇంజనీర్ గౌతమ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. శిల్పి దేవా దత్ తన 23 ఏళ్ల వయసులోనే త్రివేంద్రం సమీపంలోని అజ్మల్ అనే ప్రాంతంలో సముద్రం నేపథ్యంలో 58 అడుగుల శివ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని, ఆ ప్రాంతానికి ప్రతిరోజూ 45 వేల మందికి పైగా భక్తులు వస్తుంటారని విజయ్ గుర్తుచేశారు. ఆ శిల్పికి శివుని పట్ల ఉన్న అపార భక్తితోనే ఇటువంటి అద్భుతాలు సృష్టించగలుగుతున్నారని ఆయన కొనియాడారు. దేవా దత్‌ను బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి తీసుకువెళ్లినప్పుడు,అక్కడి చోళరాజుల కాలం నాటి పురాతన శివలింగాన్ని చూసి ఆయన ఎంతో ఆశ్చర్యపోయారని విజయ్ వివరించారు. ఈ చెరువు చుట్టూ ఉన్న కొండలు,నీరు,గాలి,భూమిని చూసిన శిల్పి, ఇక్కడ అగ్ని పుట్టాలని,అప్పుడే ఇది నిజమైన "సృష్టి క్షేత్రం" అవుతుందని భావించి 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణానికి ఇక్కడే స్థలాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. వందల ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచిపోయేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నామని,ఇది తన తండ్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి కల అని ఆయన స్పష్టం చేశారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ నాయకులను ఆహ్వానించి, ఈ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ పుణ్యకార్యం కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలసి ఈ సృష్టి క్షేత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజయ్ పిలుపునిచ్చారు. భక్తులు ఎవరైనా ఇతర పుణ్యక్షేత్రాలను సందర్శించినప్పుడు, అక్కడి నుంచి గుప్పెడు మట్టిని తీసుకువచ్చి ఇక్కడ వేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని మరింత పవిత్రంగా మార్చాలని ఆయన కోరారు. దేవుడి సన్నిధిలో ఎలాంటి అపవిత్ర కార్యాలకు తావులేకుండా రోడ్డు మార్గం నుంచి విగ్రహం వరకు అత్యంత పవిత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని విజయ్ హెచ్చరించారు.

## లింగంపేట గ్రామంలో నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ప్రారంభం



**గొలుగొండ (విశాఖ సమాచారం):**-లింగంపేట గ్రామంలో నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ఈరోజు భక్తి శ్రద్ధల మధ్య ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ వరలక్ష్మి కొండలరావు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా గరగల ఊరేగింపును ప్రారంభించారు. భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపు గ్రామ వీధుల గుండా గొలుగొండ జోగంపేట గ్రామం వరకు ఊరేగింపు నిర్వహించారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**నాతవరం (విశాఖ సమాచారం):**-మండలం జిల్లేడిపూడి గ్రామంలో దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, భగవద్గీత పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాకిరెడ్డి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వార్షికోత్సవ వేడుకలు



**నర్సీపట్నం (విశాఖ సమాచారం):-** నియోజకవర్గ కేంద్రంలోని గల పెద బొడ్డుపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సన్యాసి పాత్రుడు సహా వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో అంగరంగ వైభవంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠా మహోత్సవం



**నర్సీపట్నం (విశాఖ సమాచారం):**-నర్సీపట్నంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరిగాయి. గురువారం నాడు జరిగిన ఈ ముగింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగాయి. దాండియా,డప్పు చప్పుళ్లు,కోలాటాల నడుమ యాగశాల నుండి అమ్మవారి నూతన ఆలయం వద్దకు జరిగిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు,వారి సతీమణి శ్రీమతి పద్మావతి దంపతులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్,డాక్టర్ సువర్ణ,చింతకాయల రాజేష్, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఉదయం 9.14 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి,కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా పూర్తయ్యాయి, అనంతరం భారీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నానికి నూకాలమ్మ ఇలవేల్పు అని,పది, పదకొండు,పన్నెండు తేదీల్లో నిష్ణాతులైన పండితులతో మూడు రోజుల పాటు హోమాలు ఎంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. అలాగే ముందురోజు వేలాది మంది మహిళలు కలశాలతో పసుపు నీళ్లు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించిన ఘట్టం అత్యంత వైభవంగా జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నేటి నుంచే జాగారాలు మొదలవుతున్నాయని, రాబోయే అమావాస్య నూకాలమ్మ పండుగకు భక్తులంతా తరలివచ్చి ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. అంతేకాకుండా,ఏప్రిల్ 1వ తేదీన నర్సీపట్నంలో మరిడమ్మ పండుగ కూడా ఉండనుందని,ఈ వేడుకకు ఎక్కడెక్కడో ఉన్న బంధువులు,చుట్టాలు,అన్నదమ్ములను ఆహ్వానించి పిల్లపాపలతో కలసి ఎంతో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇంతటి భారీ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తనకు పూర్తిగా సహకరించిన ప్రతి ఒక్కరికీ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.




## స్కూటీపై అదిరిపోయే స్టిల్స్




మలయాళ ముద్దుగుమ్మ కల్యాణి ప్రియదర్శన్ అంటేనే ఒక పక్కింటి అమ్మాయిలాంటి ఫీలింగ్. కానీ, తాజాగా 'ట్రావెల్ లీజర్ ఆసియా' మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఫొటోషూట్ చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే! ముఖ్యంగా స్కూటీపై ఆమె ఇచ్చిన అదిరిపోయే స్టిల్స్, ఆ కళ్ళల్లో మెరిసే ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. మోడ్రన్ లుక్‌లోనూ క్లాసిక్ టచ్ ఇస్తూ, అటు గ్లామర్ ఇటు సింప్లిసిటీని కలగలిపి కల్యాణి కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆ వివరాలు చూద్దాం..

సాధారణంగా హీరోయిన్లంటే కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం అనుకుంటారు. కానీ కల్యాణి ప్రియదర్శన్ ఆ ఆలోచనను మార్చేసింది. ఆమె నటించిన 'లోకా చాప్టర్ 1: చంద్ర' సినిమాతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇక ఫిమేల్ సూపర్ హీరో కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ మూవీలో కల్యాణి నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న సినిమాలకు కూడా మంచి వసూళ్లు వస్తాయని ఈ సినిమా నిరూపించింది. ఈ క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే దీనికి సీక్వెల్ రాబోతోందని, అందులో కూడా తానే నటించబోతున్నానని కల్యాణి స్వయంగా ప్రకటించి ఫ్యాన్స్‌లో జోష్ నింపింది. ఇక తాజాగా బయటకు వచ్చిన ఫొటోల విషయానికొస్తే.. కల్యాణి అసలు సిసలు 'ట్రావెల్ గోల్స్' ఇస్తోంది. ఎర్రటి స్కూటీపై కూర్చుని ఆమె ఇచ్చిన స్టిల్స్ చూస్తుంటే, ఏదో అందమైన పర్యాటక ప్రాంతంలో విహరిస్తున్న అనుభూతి కలుగుతుంది. సాఫ్ట్ మేకప్, గాలికి ఎగిరే అలల వంటి జుట్టు, మరియు ఆమె చిరునవ్వు ఫొటోలకు ప్రాణం పోశాయి. ఇక ఈ షూట్‌లో ఆమె కేవలం గ్లామరస్‌గానే కాదు, చాలా పవర్‌ఫుల్‌గా కూడా కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ చూసిన నెటిజన్లు "చంద్ర ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆమె ఫ్యాషన్ సెన్స్ చాలా సహజంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. కల్యాణి ప్రియదర్శన్ అంటే కేవలం అందం మాత్రమే కాదు, బలమైన క్యారెక్టర్లు చేయగల సత్తా ఉన్న నటి అని మరోసారి అర్థమవుతోంది. సినిమాల్లో సూపర్ ఉమెన్‌గా అలరిస్తూనే, బయట ఇలాంటి ట్రెండీ ఫొటోషూట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మరి లోకా చాప్టర్ 2లో ఆమె ఎలాంటి విన్యాసాలు చేయబోతుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ గ్రేస్, ఈ కాన్ఫిడెన్స్ ఇలాగే కొనసాగాలని కోరుకుందాం.

## ఆటగాళ్ల భద్రతే మాకు ముఖ్యం: ఐసీసీ

దుబాయ్: భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను ముగించుకున్న జట్ల ప్రయాణం విషయంలో ఎదురైన విమర్శలను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తిప్పికొట్టింది. ఆటగాళ్లు, వారి కుటుంబ సభ్యుల భద్రతకే తాము ప్రాధాన్యం ఇచ్చామని.. ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు చేస్తున్న యుద్ధం వల్ల గల్ఫ్ దేశాల్లో ప్రయాణ ఆంక్షలు విధించిన నేపథ్యంలో వారిని సురక్షితంగా స్వదేశాలకు చేర్చడానికి అత్యుత్తమ మార్గాలను అనుసరిస్తున్నామని ఐసీసీ స్పష్టం చేసింది. ఇంగ్లాండ్ ఆటగాళ్లు సెమీస్‌లో ఓడిన తర్వాతి రోజే స్వదేశానికి వెళ్లిపోగా.. వీరి కంటే ముందు ప్రపంచకప్ ప్రయాణాన్ని ముగించిన వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మాత్రం చాలా రోజులు భారత్‌లో ఉండిపోయారు. దీంతో ఐసీసీ పక్షపాతంతో వ్యవహరిస్తోందని.. సరైన ప్రయాణ ఏర్పాట్లు చేయలేకపోతోందని ఆ జట్ల ఆటగాళ్లు, సహాయ సిబ్బంది నుంచి విమర్శలు వచ్చాయి. ఈ రెండు జట్ల కోసం కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసినా.. దాన్ని రద్దు చేయాల్సి వచ్చింది.

దీంతో ఆటగాళ్లకు వేర్వేరుగా వాణిజ్య విమానాల్లోనే టికెట్లను బుక్ చేసింది ఐసీసీ. వాస్తవ పరిస్థితి తెలుసుకోకుండా తమపై విమర్శలు చేస్తున్న వారికి ఐసీసీ ఒక ప్రకటన ద్వారా బదులిచ్చింది. "బుధవారం దక్షిణాఫ్రికా జట్టుకు చెందిన నలుగురు ఆటగాళ్లు, వారి కుటుంబ సభ్యులు విమానం ఎక్కారు. వచ్చే 24 గంటల్లో ఆ జట్టుకు చెందిన 29 మంది భారత్ నుంచి పయనమవుతారు. వెస్టిండీస్ జట్టుకు చెందిన తొమ్మిది మంది స్వదేశానికి వెళ్లారు. మిగతా 16 మంది వచ్చే 12 గంటల్లో బయల్దేరతారు. ఆటగాళ్లు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించి భద్రత, సంక్షేమంతో సంబంధం లేని ఏ సలహాలనూ మేం స్వీకరించం. ప్రసార మాధ్యమాల్లో వాస్తవ పరిస్థితి తెలియకుండా ఇస్తున్న సలహాలన్నీ సరైనవి కావు. ఇంగ్లాండ్ జట్టుకు చేసిన ప్రయాణ ఏర్పాట్లకు.. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు ఎదుర్కొంటున్న పరిస్థితికి సంబంధం లేదు. వాళ్ల ప్రయాణ మార్గాలు వేరు, ఎదుర్కొంటున్న పరిస్థితులు వేరు. వీరి సంగతి వేరు. ప్రయాణం ఆలస్యం కావడం వల్ల ఆటగాళ్లు, సహాయ సిబ్బంది అసహనాన్ని మేం అర్థం చేసుకోగలం. మేం కూడా వారిలాగే బాధ పడుతున్నాం. ఈ విషయంలో ప్రయాణ ఆంక్షలు సహా ఎన్నో పరిణామాలు ముడిపడి ఉన్నాయి. ఆటగాళ్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, పిల్లలు కూడా ఉన్నారు. భద్రత సహా వాళ్లందరి ప్రయాణ ఏర్పాట్ల విషయంలో మేం పూర్తిగా సంతృప్తి చెందాకే ఇక్కడి నుంచి పంపగలం. ఈ విషయంలో రాజీ లేదు. ప్రయాణం ఆలస్యం కావడం వల్ల పడుతున్న అదనపు భారం మొత్తం మేమే భరిస్తున్నాం" అని ఐసీసీ స్పష్టం చేసింది

## వివాదాస్పద నటి బయోపిక్.



మిళ నటి సోనా హైడెన్ బయోపిక్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. 'స్మోక్' పేరుతో రూపొందుతున్న ఈ బయోపిక్ ని సోనా స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఈ జీవితకథలో దివంగత లెజెండరీ గాయకుడి కుమారుడు కం ప్రముఖ గాయకుడి మధ్య జరిగిన వివాదం కూడా హైలైట్ గా ఉండబోతోందా? అంటూ టాలీవుడ్ కోలీవుడ్ లో గుసగుస మొదలైంది. అప్పట్లో కోలీవుడ్‌లో పెను సంచలనం సృష్టించిన ఈ గొడవ గురించి సోనా ఏవిధంగా తెరపై చూపించబోతోందో అనే చర్చ సాగుతోంది.

2011లో ఒక సినిమా సక్సెస్ పార్టీలో జరిగిన ఈ ఘటన అప్పట్లో మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది. ఒక పబ్లిక్ ఈవెంట్‌లో సదరు గాయకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించారని.. తనను వేధించారని సోనా హైడెన్ బహిరంగంగా ఆరోపణలు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ ఘటనపై సోనా హైడెన్ తీవ్రంగా స్పందిస్తూ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అతడు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని.. ఆ సమయంలో ఆయన మద్యం మత్తులో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. తన ఆత్మగౌరవానికి భంగం కలిగిందని.. తనకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వివాదం కారణంగా అప్పట్లో సదరు గాయకుడి ప్రతిష్టకు తీవ్రమైన భంగం వాటిల్లింది. చిత్ర పరిశ్రమలోని పెద్దలు కూడా ఈ విషయంలో తలదూర్చాల్సి వచ్చింది.

అయితే ఈ కేసు పోలీసుల వరకు వెళ్లినా కానీ.. కొన్ని రోజుల తర్వాత అనూహ్యంగా సద్దుమణిగింది. సినీ పెద్దలు .. కామన్ స్నేహితుల సమక్షంలో జరిగిన చర్చల అనంతరం సోనా తన ఫిర్యాదును ఉపసంహరించుకున్నారు. అతడు తనకు క్షమాపణలు చెప్పారని.. అందుకే తాను కేసును వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఆయన తండ్రి, దివంగత గాయకుడిపై ఉన్న గౌరవంతోనే సోనా ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని నిర్ణయించుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. చాలా కాలం తర్వాత మళ్ళీ సోనా తన ఇంటర్వ్యూలలో తన కెరీర్ దెబ్బతినడానికి ఇలాంటి వివాదాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో తనకు సరైన మద్దతు లభించలేదని.. ఒంటరిగా పోరాడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం తన జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న -స్మోక్- వెబ్ సిరీస్‌లో ఇలాంటి కొన్ని సంచలన నిజాలను చూపే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సోనా తెలుగులో ఆంధ్రావాలా (ఎన్టీఆర్) చిత్రంలో నటించారు. తమిళంలో తళా అజిత్ సినిమాతో తెరంగేట్రం చేసారు. ఈ భామ పలు వివాదాల కారణంగా ఎప్పుడూ మీడియా హెడ్ లైన్స్ లో నిలిచారు. నటి సోనా హైడెన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చిత్ర పరిశ్రమలో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ముఖ్యంగా తమిళ స్టార్ కమెడియన్ వడివేలు ప్రవర్తన కారణంగా తాను కెరీర్‌లో భారీగా నష్టపోయానని సోనా ఆవేదన వ్యక్తం చేశారు. వడివేలు కారణంగా 16 అవకాశాలు వదులుకున్నానని సోనా బహిరంగంగా వెల్లడించారు.

## రానున్నది వన్డే ప్రపంచకప్. 2027లో





టీ20ల ప్రభావం వల్ల గత కొన్నేళ్లలో వన్డేలకు ఆదరణ తగ్గి ఉండొచ్చు. ఆ మ్యాచ్‌ల సంఖ్యా గణనీయంగా తగ్గి ఉండొచ్చు. కానీ.. ఇప్పటికీ వన్డే ప్రపంచకప్పే క్రికెట్లో అత్యున్నత టోర్నీ అనడంలో సందేహం లేదు. రెండేళ్లకోసారి వచ్చే పొట్టి కప్పు కంటే నాలుగేళ్లకు ఒకసారి ఆడే వన్డే ప్రపంచకప్‌నే క్రికెటర్లు కూడా గొప్పగా భావిస్తారు. ఆ ప్రతిష్ఠాత్మక టోర్నీలో భారత్ రెండుసార్లు విజేతగా నిలిచింది. 1983లో కపిల్ డెవిల్స్ తొలి కప్పును అందుకుంటే.. 2011లో ధోనీసేన ఛాంపియన్‌గా నిలిచింది. తర్వాతి మూడు టోర్నీల్లోనూ భారత్‌కు నిరాశ తప్పలేదు. 2023లో గొప్ప ప్రదర్శన చేసినప్పటికీ.. కప్పు అందినట్లే అంది చేజారింది. ఇక దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడిగా ఆతిథ్యమిచ్చే తర్వాతి కప్పులో గెలిచి తీరాలని భారత్ పట్టుదలతో ఉంది. 20 నెలల వ్యవధిలో రెండు టీ20 ప్రపంచకప్‌లు గెలిచి పరిమిత ఓవర్ల క్రికెట్లో తన ఆధిపత్యాన్ని చాటింది టీమ్‌ఇండియా. ఇదే ఊపులో వన్డే కప్పును కూడా సొంతం చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ముందు నుంచే పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తేనే అది సాధ్యమవుతుంది.

టీ20 ప్రపంచకప్ కోసం కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ కలిసి ఇదే చేశారు. చాలా ముందుగానే జట్టుపై ఒక అంచనాకు వచ్చారు. ఎక్కువగా కుర్రాళ్లకు పెద్ద పీట వేసి వారికి విరివిగా అవకాశాలు ఇచ్చారు. దీంతో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ లాంటి కుర్రాళ్లు జట్టులో కీలక ఆటగాళ్లుగా ఎదిగారు. టోర్నీకి దగ్గర్లో జట్టు అవసరానికి తగ్గట్లు కొన్ని మార్పులు చేర్పులు చేశారు. శుభ్‌మన్ గిల్‌కు అవకాశమిచ్చి చూస్తే అతను ఉపయోగించుకోలేకపోయాడు. వన్డేలు, టెస్టుల్లో కెప్టెన్ అయినప్పటికీ.. ప్రదర్శన సరిగా లేని అతడిపై వేటు వేయడానికి వెనుకంజ వేయలేదు. జితేశ్ శర్మను తప్పించి టాప్ ఆర్డర్ అవసరాలకు తగ్గట్లు ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేయడం కూడా వ్యూహాత్మక నిర్ణయం. ఇవన్నీ బాగా పని చేశాయి. ఇప్పుడు వన్డే ప్రపంచకప్ కోసం కూడా ఇలాగే వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. జట్టు కోసం అవసరమైతే కఠిన నిర్ణయాలూ తీసుకోవాలి. చాలా ముందే జట్టుపై ఒక అంచనాకు రావడం, ప్రపంచకప్ కోసం ఆటగాళ్లతో ఒక పూల్‌ను సిద్ధం చేయడం అవసరం. వచ్చే ఏడాదిన్నరలో టీమ్‌ఇండియా వీలైనన్ని ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడడం.. ప్రపంచకప్ వేదిక అయిన ఆఫ్రికాలో పర్యటించడం మీద బీసీసీఐ దృష్టి సారిస్తుందనడంలో సందేహం లేదు. వచ్చే రెండు నెలలు ఐపీఎల్ సందడి ఉంటుంది. ఈలోపు కోచ్ గంభీర్ తన బృందంతో కలిసి వన్డే ప్రపంచకప్ కోసం ప్రణాళికలు రచిస్తే.. జూన్ నుంచి వాటిని అమల్లో పెట్టడమే తరువాయి. బంతి బలం పెరగాలి: భారత్‌కు బ్యాటింగ్‌లో ఎప్పుడూ తిరుగులేదు. ఇటీవల టీ20 ప్రపంచకప్‌లోనూ అంతే. కానీ ఈ టోర్నీలో కూడా బౌలింగ్ పరంగా తడబాటు తప్పలేదు. కొన్నేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉంది. సరైన ప్రత్యామ్నాయాలు లేకపోయినప్పటికీ.. షమిని సెలక్టర్లు పూర్తిగా పక్కన పెట్టేశారు. సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ లాంటి బౌలర్లు అంతగా భరోసానివ్వలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో షమిని మళ్లీ జట్టులోకి ఎంపిక చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అతను ఏడాదిగా దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నాడు. వచ్చే ప్రపంచకప్ వరకు ఫిట్‌నెస్‌ను కాపాడుకునే స్థితిలో ఉంటే షమికి ఇంకో అవకాశం ఇవ్వడంలో తప్పు లేదు. రంజీ ట్రోఫీలో అదరగొట్టిన ఆకిబ్ నబి సెలక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడబోతున్న అతను.. టోర్నీపై తనదైన ముద్ర వేయగలిగితే.. ప్రపంచకప్ కోసం అతణ్ని సిద్ధం చేయొచ్చు. ఇంకా కొన్ని పేస్ బౌలింగ్ ప్రత్యామ్నాయాలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. స్పిన్‌లోనూ టీమ్‌ఇండియా ఒకప్పటంత బలంగా కనిపించడం లేదు. వరుణ్ చక్రవర్తి ప్రభావం తగ్గింది. కుల్‌దీప్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. రవి బిష్ణోయ్‌పైనా దృష్టిసారించాల్సి ఉంది. మొత్తంగా బౌలింగ్‌లో భారత్ కచ్చితంగా మెరుగుపడాల్సిందే.

వాళ్లిద్దరూ ఉన్నట్లేనా?

2027 వన్డే ప్రపంచకప్ చర్చ వచ్చినపుడల్లా అందరి దృష్టీ విరాట్ కోహ్లి, రోహిత్ శర్మల వైపు మళ్లుతోంది. 2023 టోర్నీనే వారికి చివరి వన్డే ప్రపంచకప్ అవుతుందని అప్పట్లో అనుకున్నారు. ఆ టోర్నీ అయ్యేటప్పటికి రోహిత్ వయసు 35 ఏళ్లు కాగా.. కోహ్లి 34 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. ఇంకో నాలుగేళ్లు ఫామ్, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే అనుకున్నారంతా. కానీ టోర్నీ ముగిసి రెండున్నరేళ్లు కావస్తుండగా.. ప్రస్తుతం ఈ ఇద్దరూ మెరుగైన స్థితిలోనే ఉన్నారు. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచాక పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన రో-కో.. నిరుడు టెస్టు క్రికెట్ నుంచి కూడా తప్పుకొన్నారు. వన్డేల్లో కొనసాగడం మీదా సందేహాలు కలిగాయి కానీ.. చివరగా ఆడిన మూడు సిరీస్‌ల్లోనూ ఈ ఇద్దరూ గొప్పగా రాణించారు. వారికి ఫిట్‌నెస్ పరంగానూ ఏ ఇబ్బందులూ ఉన్నట్లు కనిపించడం లేదు. రోహిత్ అయితే ఎన్నడూ లేనంతగా బరువు తగ్గి నాజూగ్గా తయారయ్యాడు. రాబోయే ఐపీఎల్‌లో ఈ ఇద్దరూ రాణిస్తే.. ప్రపంచకప్ ఆడడానికి తమ సన్నద్ధతను చాటినట్లే. అయితే తర్వాత ఇంకో ఏడాది పాటు ఫామ్, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ సాగడం కీలకం. ఆట బావున్నంత వరకు వారి స్థానాలకు ఢోకా ఏమీ ఉండదు.

## అల్లు వారి 75 అడుగుల డాల్బీ స్క్రీన్ టికెట్ రేటు ఎంత బాస్?




ప్రధాన మీడియాలో కంటే సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరిగి.. ఆ వీడియోలకు భారీ ఎత్తున వ్యూస్ తెచ్చుకున్న అల్లు అర్జున్ కోకాపేటలో స్టార్ట్ చేస్తున్న అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కారణం.. ఈ మల్టీప్లెక్స్ ను తొలిసారి ప్రేక్షకులకు రేపు (ఫిబ్రవరి 12) అందుబాటులోకి తెస్తున్నారు. సినీ ప్రియులను విపరీతంగా ఆకర్షిస్తున్న ఈ మల్టీప్లెక్స్ లో ప్రత్యేకత ఏమంటే.. దేశంలోనే కాదు ఆసియాలోనే అతి పెద్ద డాల్బీ స్క్రీన్ ఇక్కడ ఉంది. దీన్నో విజువల్ వండర్ గా చెబుతున్నారు. అలాంటి స్క్రీన్ త్వరలో అందుబాటులోకి రానుంది. దీన్లో సినిమా చూసే అనుభవం మరో స్థాయిలో ఉంటుందని చెబుతున్నారు. ఈ మల్టీ ఫ్లెక్స్ లో నాలుగు స్క్రీన్లు ఉంటాయి. అందులో ఇస్పెషల్ డాల్బీ విజన్ స్క్రీన్. ఈ స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉంటుంది. ఆసియాలోనే అతి పెద్ద స్క్రీన్ గా గుర్తింపు పొందిన దీన్ని త్వరలో ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతానికి భారతదేశంలో కేవలం మూడు మాత్రమే డాల్బీ విజన్ స్క్రీన్లు ఉన్నాయి. అందులో ఒకటి పూణెలో 55 అడుగుల స్క్రీన్ అయితే.. బెంగళూరులో ఉన్న 65 అడుగుల స్క్రీన్ రెండోది. తాజాగా హైదరాబాద్ లోని కోకాపేటలో 75 అడుగుల స్క్రీన్ రూపంలో అల్లు సినిమాస్ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇంతకూ ఈ సినిమా థియేటర్ టికెట్ ఎంత ఉంటుంది? అన్నదిప్పుడు ఆసక్తికర చర్చగా మారింది.దసినీ వర్గాల నుంచి.. మార్కెట్ అంచనాల ప్రకారం చూస్తే.. మామూలు రోజుల్లో రూ.500 చొప్పున ఒక్కో టికెట్ ఉంటుందని.. అదే కొత్త సినిమా విడుదల వేళలో మాత్రం రూ.వెయ్యి వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరి.. దీనికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందా? అంటే.. చట్టంలో ఉన్న వెసులుబాటు ఈ థియేటర్ లో టికెట్ ధరల్ని ప్రత్యేకంగా పెంచుకునే వీలు కల్పిస్తుందని చెబుతన్నారు. అల్లు సినిమాస్ అల్ట్రా లగ్జరీ మల్టీఫ్లెక్స్ సెగ్మెంట్ లోకి రావటం వల్ల.. డాల్బీ విజన్ స్క్రీన్ కు భారీగా టికెట్ ధరల్ని ఫిక్స్ చేసుకునే వీలుంది. ఈ ప్రత్యేక స్క్రీన్ ను మాత్రం ఉగాది సందర్భంగా విడుదలయ్యే ఉస్తాద్ భగత్ సింగ్ తో షురూ చేస్తారని చెబుతున్నారు. ఇదే స్క్రీన్ లో ధురంధర్ 2 ను కూడా ప్రదర్శిస్తారని చెబుతున్నారు. ఏమైనా ఈ థియేటర్ సినీ ప్రియులకు విజువల్ ఫీస్ట్ గా మారుతుందని చెప్పాలి.

## స్టేడియాన్ని వదిలి పోవాలనిపించలేదు: సూర్యకుమార్ యాదవ్

'టీమ్ ఇండియా వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడం ఆనందంగా ఉంది. స్వదేశంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో మేం ఆడిన తీరుపై గర్వంగా ఉంది. వరల్డ్ కప్ గెలుచుకున్న తర్వాత నేనసలు నిద్రపోలేదు. స్టేడియాన్ని వదిలి పోవాలనిపించలేదు. రాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నాం. కుటుంబ సభ్యులతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నాం. హోటల్ చేరుకున్న తర్వాత కూడా నిద్రపోలేదు. జట్టులోని చాలా మంది ఉదయం ఏడు గంటల వరకు మేలుకొనే ఉన్నారు' అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు.

**'థ్యాంక్యూ బీసీసీఐ..'**

'మనం ప్రతి రోజూ వరల్డ్ కప్‌లు గెలవం. జట్టులో చాలా మంది వయసు 24, 25 సంవత్సరాలే. ఈ వయసులో వారు వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్‌లో ఉండటం వారికి ప్రత్యేక అనుభవం. మా కుటుంబ సభ్యులు నిత్యం మాకు మద్దతిస్తూ ఉంటారు. మాతో కలిసి ఉండేందుకు కుటుంబ సభ్యులకు అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐకి (దీజజ×) కృతజ్ఞతలు' అని సూర్య పేర్కొన్నాడు.

**గంభీర్ నవ్వాడు.. ప్రపంచకప్ విజయంతో ఉపశమనం**

'అప్పుడు ఒత్తిడి కాస్త ఎక్కువగానే ఉంది'

గ్రూప్ స్టేజిలో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయిన అంశంపై మాట్లాడుతూ 'స్వదేశంలో టోర్నీ ఆడటం అంటే కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. మొదట్లో రోలర్ కోస్టర్ రైడ్ చేసినట్లుగా మా ప్రయాణం కఠినంగానే సాగింది. జట్టు కోసం సరైన సమయంలో ఏం చేయాలనే దాని మీద ఆలోచించి అమల్లో పెట్టాం. వ్యక్తిగత మైలురాళ్ల గురించి కాకుండా జట్టు విజయం కోసమే ఎక్కువగా ఆలోచించాం' అని సూర్య వివరించాడు.

**'వారికి మద్దతుగా నిలిచాం..'**

అభిషేక్ శర్మ వరుణ్ చక్రవర్తి ఫామ్ లేమి గురించి అతడు స్పందించాడు. 'ఆ సమయంలో వారికి మద్దతుగా నిలిచాం. మైదానంలో వారితో కలిసి మాట్లాడాం. వారిని కాఫీ షాప్‌లకు తీసుకెళ్లాం. వారితో కలిసి భోజనం చేశాం. వారి మనసులో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేశాం. మా అనుభవాలను వారితో పంచుకున్నాం. జరిగిపోయిన విషయాలను పక్కనపెట్టి.. జరగాల్సిన వాటిపై దృష్టి పెట్టాలని సూచించాం. ఫైనల్‌కు ముందు సైతం ఆ ఇద్దరు అత్యుత్తమంగా రాణిస్తారని వారిపై నమ్మకంతోనే ఉన్నా' అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. 'మేం 250+ స్కోర్ సాధించిన తర్వాత ఈ మ్యాచ్‌లో మాదే పైచేయి అని అర్థమైంది. మా బౌలింగ్ దళంపై చాలా నమ్మకముంది. ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా టీమ్‌ఇండియాకు ప్రధాన బలం. ఫైనల్‌లోనూ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాడు' అని సూర్య కుమార్ యాదవ్.. బుమ్రాను కొనియాడాడు.

**'వైనాట్ హ్యాట్రిక్..'**

"వరల్డ్ కప్ జట్టు ఎంపికకు ముందు ఇషాన్ కిషన్‌కు కాల్ చేసి.. 'నా కోసం వరల్డ్‌కప్ గెలిపిస్తావా?' అని అడిగా. 'మీరు నా మీద నమ్మకముంచితే సాధించి చూపిస్తా' అని అన్నాడు. చెప్పినట్లుగానే బాగా రాణించాడు. దేశవాళీల్లో అద్భుతంగా రాణించి, భారత జట్టులోకి పునరాగమనం చేశాడు. సంజు శాంసన్‌కూడా చక్కగా రాణించాడు. మేం వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్ గెలిచాం. మూడోసారి గెలిచి, హ్యాట్రిక్ సాధించేందుకు కృషి చేస్తాం. వైనాట్ హ్యాట్రిక్. ఒలింపిక్స్‌లోనూ విజయం సాధించాలనుకుంటున్నాం' అని సూర్యకుమార్ పేర్కొన్నాడు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, vspnews4@gmail.com